


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 39 | మంగళవారం 4 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 39 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 4 TUESDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00

# ఇది మన బెంచ్ మార్క్..

**తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**తిరుపతిలో హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటు చేసిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్**

**రూ.1000 కోట్ల పెట్టుబడి, 2 వేల మందికి ఉపాధి**

**ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యం : వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**





తిరుపతి: తిరుపతిలోని రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్‌లో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్... పారిశ్రామిక అవసరాల కోసం పీఎన్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్‌కు సరికొత్త విధానాన్ని అనుసరిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సాంకేతికత కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందని, భారతదేశ శక్తి పరివర్తనకు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుందని వివరించారు. తిరుపతిలో ప్రవేశపెట్టిన స్కేలబుల్ మోడల్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇంకా దేశవ్యాప్తంగా ఇతర పరిశ్రమల్లోనూ అనుకరించవచ్చని చెప్పారు. ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఎండీ, చైర్మన్ రాహుల్ ముంజల్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ సీఈవో శ్రీవాత్సన్ అయ్యర్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ ఎండీ ఉజ్వల్ ముంజల్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ సీఈవో కౌసిక్ మన్నా, ఓప్మీయం సీఈవో ఆర్నే బాలంటైన్ పాల్గొన్నారు.

**లక్ష్యానికి తొలి అడుగు ఇది** స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనలో పేర్కొన్నట్టుగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలి అడుగు అవుతుం దన్నారు. రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ICE) పాలసీ 2024 కింద 160 గెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, క్లీన్ ఎనర్జీలో రూ.10 ట్రిలియన్ పెట్టుబడిని సాధిస్తామనే విశ్వాసం ఉందన్నారు. శిలాజ ఇంధనాలపై ఆంధ్రప్రదేశ్ ఆధారపడటం తగ్గించడానికి, 2070 నాటికి భారతదేశం యొక్క నెట్-జీరో లక్ష్యానికి మద్దతు ఇవ్వడానికి, ముడి చమురు దిగుమతులను తగ్గించడానికి, ఇంధన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. "గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌తో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ జైత్రయాత్ర మొదలు కావాలని కోరుకుంటున్నాను. రాష్ట్రంలో వాణిజ్యానికి ఉన్న అనుకూల విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి హీరో ఫ్యూచర్ ఎనర్జీస్‌కు సహకారం అందిస్తాయి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

**..ఎన్నో వనరులు...వినియోగించుకోండి**

విస్తారమైన తీరప్రాంతం, లోతైన సముద్ర ఓడరేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో ఆంధ్రప్రదేశ్... దేశీయ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ అనువైందని ముఖ్యమంత్రి అన్నారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో రెండు వేల మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్ నెలకొల్పడంతో తిరుపతి, చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు.

**ప్రాజెక్టుతో ఎన్నో లాభాలు**

రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి కలుగుతుంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. దీనిని ఏడాదికి 54 టన్నులకు పెంచుకునే అవకాశం ఉంది. ఏడాదికి 206 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు, వాతావరణంలోకి ఏడాదికి 190 నుంచి 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుంది. మొత్తమ్మీద 8 శాతం నుంచి 10 శాతం ఉద్గారాల తగ్గింపు సాధ్యమవుతుంది.

## ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల

**ఈ నెల 10 వరకు నామినేషన్ దాఖలుకు అవకాశం**

**ఈ నెల 20న పోలింగ్**

**అదేరోజు సాయంత్రం కౌంటింగ్**




అమరావతి: ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలయింది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలుకు అవకాశం ఉంటుంది. 11వ తేదీన నామినేషన్ల పరిశీలన, 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. ఈ నెల 20న పోలింగ్ జరగనుంది. అదేరోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహిస్తారు. యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబుల ఎమ్మెల్సీ పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చింది. ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమి తరపున డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు, పవన్ కోసం పిఠాపురం ఎమ్మెల్యే సీటును త్యాగం చేసిన టీడీపీ నేత వర్మకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. మిగిలిన మూడు సీట్లను వివిధ సామాజికవర్గాలకు ఇచ్చే అవకాశం ఉంది. సంఖ్యాబలం లేని వైసీపీకి ఒక్క ఎమ్మెల్సీ స్థానం కూడా దక్కే అవకాశం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అసెంబ్లీ డిప్యూటీ సెక్రటరీ వనితా రాణిని ఈసీ నియమించింది. మరో ఇద్దరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కూడా నియమించింది. ఈరోజు నుంచే నామినేషన్లను స్వీకరిస్తారు.

## ఉచిత విద్యుత్‌కు రూ. 12,400 కోట్లు ఖర్చు చేస్తున్నాం: మంత్రి గొట్టిపాటి

**రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న గొట్టిపాటి**

**40,336 కనెక్షన్లు మంజూరు చేశామని వెల్లడి**

**డిస్కమ్ ల మధ్య రేట్లలో అంతరం లేకుండా చూస్తామన్న మంత్రి**



అమరావతి: రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి తెలిపారు. కూటమి ప్రభుత్వం రాగానే 40,336 వ్యవసాయ కనెక్షన్ లు మంజూరు చేశామని తెలిపారు. 22,709 కనెక్షన్ లు రైతులకు ఇచ్చి, ఇప్పటికే వినియోగంలోకి తెచ్చామని వెల్లడించారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కు రూ. 2.60 లక్షలు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఉచిత విద్యుత్ కు రూ. 12,400 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో వేర్వేరు రేట్లకు ట్రాన్స్ ఫార్మర్లు కొనుగోలు చేశారని... ఇకపై అలా జరగకుండా చూస్తామని గొట్టిపాటి చెప్పారు. ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాలు జరిగితే వెంటనే ఫిర్యాదు చేసి వివరాలు ఇస్తే... కొత్త ట్రాన్స్ ఫార్మర్లు ఇస్తామని తెలిపారు. డిస్కమ్ ల మధ్య రేట్లలో అంతరం లేకుండా చూస్తామని చెప్పారు.

## త్వరలోనే మెగా డీఎస్సీ: మంత్రి నారా లోకేశ్



అమరావతి: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టుల భర్తీకి త్వరలోనే మెగా డీఎస్సీ ప్రకటిస్తామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీలో వెల్లడించారు. వైసీపీ సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ (సంతనూతల పాడు), ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి (రాజంపేట), రేగం మత్స్యలింగం (అరకు), బి. విరూపాక్షి (ఆలూరు) పంపిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ శాసనసభలో సమాధానమి చ్చారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల హయాంలో ఒక్క డీఎస్సీ కూడా విడుదల చేయలేదని మంత్రి విమర్శించారు. గత 30 ఏళ్లలో టీడీపీ ప్రభుత్వాల హయాంలో 13 డీఎస్సీలను నిర్వహించి, 1,80,272 టీచర్ పోస్టులను భర్తీ చేసిందని గుర్తు చేశారు. ఇక రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌లో 2014-19 మధ్య చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం 2014,18,19లలో మూడు డీఎస్సీలు నిర్వహించిందన్నారు. తద్వారా 16,701 టీచర్ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి గణాంకాలను మంత్రి లోకేశ్ వివరించారు.

## శాసనమండలిలో బొత్సకు దిమ్మదిరిగే కౌంటర్ ఇచ్చిన అచ్చెన్నాయుడు...

అమరావతి: ఏపీ శాసనమండలి సమావేశాలలో ఇవాళ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఓ అంశంలో వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతుండగా, మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. దాంతో అచ్చెన్నాయుడు స్పందిస్తూ... ఉండమ్మా, ఎవరైనా మాట్లాడొచ్చు... వాళ్లు, వీళ్లు మాత్రమే మాట్లాడాలని లేదు... ఎవరైనా స్పందించి మాట్లాడొచ్చు... సమష్టి బాధ్యతతో మాట్లాడొచ్చు... మేం చెప్పింది తప్పయితే దానికి నువ్వు మాట్లాడాలి... మేం మాట్లాడకూడదు అంటే అది తప్పు అంటూ బదులిచ్చారు. అచ్చెన్న ఈ క్రమంలో బొత్సకు అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. "అధ్యక్షా... ఒక్క నిమిషం టైమ్ ఇవ్వండి అధ్యక్షా. గౌరవనీయ బొత్స సత్తిబాబు గారు నా గురించి వ్యక్తిగతంగా మాట్లాడారు. ఏదో ఎమ్మెల్యే అయ్యాడు, మంత్రి అయ్యాడు అంటూ మాట్లాడారు. నేను నిరంతరం ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తిని. మీలాగా గాలి వీస్తే గెలవడం, గాలి వీయకపోతే ఓడిపోవడం ఎప్పుడూ నా లైఫ్ లో లేదు. గాలి వీచినా, గాలి



వీయకపోయినా... ఎలాంటి క్లిష్ట సమయంలో అయినా గెలిచే వ్యక్తిని నేను. నాకెప్పుడూ పదవుల మీద వ్యామోహం లేదు. పదవి ఉన్నా, పదవి లేకపోయినా నిరంతరం ప్రజల కోసం పనిచేసే తత్వం నాది" అంటూ అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కాగా, గత ఎన్నికల్లో బొత్స సత్యనారాయణ ఓటమిపాలైన సంగతి తెలిసిందే.

## పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల స్థలం ఇస్తాం: అనగాని సత్యప్రసాద్

అమరావతి: అందరికీ ఇళ్లు పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల ఇళ్ల స్థలాలను ఇస్తా మని ఏపీ రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పా రు. పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీపై శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు రాజశేఖర్, హనుమంతరావు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన ఈ మేరకు తెలిపారు. ఇప్పటి వరకు ఇళ్ల పట్టాల కోసం 70,232 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. గత ప్రభుత్వం సెంటు స్థలం మాత్రమే ఇస్తే... తమ ప్రభుత్వం రెండు, మూడు సెంట్ల స్థలాన్ని ఇస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన జగనన్న ఇళ్ల పథకం పెద్ద కుంభకోణమని అనగాని విమర్శించారు. పార్టీ కార్యకర్తలు, ధనవంతులు, ఉద్యోగులు, సొంత మనుషులకు ఇళ్ల పట్టాలు పంచి పెట్టారని అన్నారు. భూముల కొనుగోళ్లలో కూడా పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు. డంపింగ్ యార్డుల పక్కనున్న భూములు, వర్షం వస్తే మునిగిపోయే భూములు, శ్మశాన భూములు, నివాసయోగ్యం కాని భూములను రెండింతలు, మూడింతలు అధిక ధరకు ప్రభుత్వంతో కొనిపించారని మండిపడ్డారు. రూ. 10,500 కోట్లతో 26 వేల ఎకరాల ప్రైవేట్ భూములను కొనుగోలు చేశారని... ఇందులో వేల కోట్ల రూపాయలు వైసీపీ నేతలు, కార్యకర్తల జేబుల్లోకి వెళ్లాయని చెప్పారు.

# ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్



ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావాలంటూ నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ పిల్‌ను దాఖలు చేసింది. ప్రమాదం జరిగి పది రోజులవుతున్నప్పటికీ కార్మికుల ఆచూకీ లేదని కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది.తెలంగాణ ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. టన్నెల్ సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీం, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొంటున్నట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.ఇరవై నాలుగు గంటలు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. సహాయక చర్యలను ప్రభుత్వం పరిశీలిస్తోందని కోర్టుకు తెలిపారు. అడ్వొకేట్ జనరల్ తెలిపిన వివరాలను నమోదు చేసిన హైకోర్టు పిల్‌పై విచారణను ముగించింది.

# జనసేన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు



కాకినాడ: (రాయల్ జర్నలిజం)మార్చి , 3 : పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ సభకు పాయంకారావుపేట నియోజకవర్గ సమన్వయకర్తగా తనకు బాధ్యతలు అప్పగించడం పట్ల మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కాకినాడ జనసేన పార్టీ నాయకులు డా. మల్లాడి రాజేంద్ర ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మరియు డిప్యూటీ ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కి ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 14న పిఠాపురంలో జరిగే పార్టీ ఆవిర్భావ సభకు పనిచేసే గురుతర బాధ్యతను తనకు అప్పగించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ ఆవిర్భావ సభకు నాయకులకు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ఏర్పాట్లు చేసి సభను జయప్రదం చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేసారు.

# గంగా నదిలో కాలుష్యాన్ని ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## భారత హేతువాద సంఘం అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య

## దేశాభివృద్ధికి శాస్త్రీయ విధానాన్ని ప్రోత్సహించాలి




కాకినాడ(రాయల్ జర్నలిజం)మార్చి , 3 : కుంభమేళా పేరుతో గంగా నదిలో మల మూత్రాల కాలుష్యాన్ని ప్రోత్సహించడంపై చర్యలు తీసుకోవాలని భారత హేతువాద సంఘం డిమాండ్ చేసింది. ప్రజలు మతపరమైన మిధ్య కల్పన వల్ల తమ ఆరోగ్యాన్ని ప్రమాదంలో పెట్టుకోవద్దని, మత విశ్వాస పేరుతో మోసగించవద్దని భారత హేతువాద సంఘం అధ్యక్షుడు నార్నే వెంకటసుబ్బయ్య సూచించారు. ఆదివారం కాకినాడలో స్థానికంగా ఆయన విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. కుంభమేళాలో కోట్లాదిమంది స్నానాలు చేయటం వల్ల అక్కడ మల మూత్రాలు పెరిగిపోయి గంగానది నీటి నాణ్యత తీవ్రంగా పడిపోయిందన్నారు. నీటిలో కోలీఫామ్ బ్యాక్టీరియా ఉందని అవి స్నానం చేయడానికి, తాగడానికి పనికిరాని చెప్పిన సంగతిని ఆయన గుర్తు చేశారు. ఆ నిపుణులు ఇచ్చిన సూచనలను యుపి సీఎం యోగి, ప్రధాని మోదీలు విరుద్ధంగా ప్రకటన చేయడం పట్ల వారిపై చర్యలు తీసుకోవాలని సుబ్బయ్య డిమాండ్ చేశారు. గతంలో గంగా నదిని నాశనం చేసిన పండిట్ రవిశంకర్కు పర్యావరణ పరిరక్షణ సంస్థ 100 కోట్ల జరిమానా విధించిందని కానీ ఇప్పటికీ ఆ జరిమానా చెల్లించలేదన్నారు. ప్రస్తుతం జరిగిన గంగా నదికి కుంభమేళాలో 60 కోట్ల మంది స్నానం చేయడం వల్ల ఆ నీళ్లు కలుషితమయ్యాయని దీనికి ఎన్ని రెట్లు పరిహారం విధించాలో చెప్పాలన్నారు.ప్రజల్లో మత రహిత వాదనను పెంచాలని దానికి పాలకులు మతాన్ని వినియోగించకూడదన్నా రు. శాస్త్రీయంగా ఆలోచించే సమాజాన్ని నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని హితవు పలికారు. దేశం అభివృద్ధి చెందాలంటే శాస్త్రీయ విధానాన్ని పాలకులు అనుసరించి ప్రజల్లో విజ్ఞానం పెంచాలని సుబ్బయ్య సూచించారు. ఈ సమావేశంలో భారత హేతువాద సంఘం సభ్యులు గ్రంధి నాగేశ్వరరావు, పసుపులేటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కాటన్ బ్యారేజ్ ని పరిరక్షించకపోతే ప్రమాదం పొంచి ఉంది - అసెంబ్లీలో ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి (రాయల్ జర్నలిజం)మార్చి , 3 : గోదావరి డెల్టా సమస్యలపై ఈరోజు అసెంబ్లీలో ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రస్తావించారు ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ..గోదావరి డెల్టా భారతదేశానికే ధాన్యగారంగా ఉన్న పరిస్థితులలో గత ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యం కారణంగా సాగునీరు, మురుగు నీరు విషయాలలో రైతాంగం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటా ఉందికూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి మరియు ఇరిగేషన్ మంత్రి గార్ల చొరవతో టెంపరరీ రిలీఫ్ కోసం నిధులు కేటాయించినట్లు మంత్రి చెప్పడం చాలా ఆనందదాయకంకానీ ఇపుడు జరుగుతున్న డీసిల్టింగ్ తదితర పనులకు 48 - 49% లెస్ కు కాంట్రాక్టర్లు కోట్ చేసారు. ప్రస్తుతం ఇరిగేషన్ శాఖలో లష్కర్ లు గానీ, సిబ్బంది గానీ కొరత ఉన్న నేపధ్యంలో ఇన్స్ స్పెక్షన్లు సరిగా చేయలేని పరిస్థితులలో లెస్ కి కోట్ చేసిన కాంట్రాక్టర్లు పనులు ఏవిధంగా చేస్తారనేది మనందరికీ తెలిసిన విషయమేదీనివలన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఆక్వాకల్చర్ కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. రోడ్లపైకి నీరు చేరి రోడ్లు పాడయ్యే పరిస్థితి ఉందిఈ నేపధ్యంలో గోదావరి డెల్టాని ఆధునీకరించవలసిన అవసరం ఉందని గౌరవ మంత్రివర్యులకు సభ ద్వారా తెలియజేసుకుంటున్నానునదులను అనుసంధానం చేసి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ని నీటి పారుదల రంగంలో ఒక నమూనాగా తయారు చేయాలని ముఖ్యమంత్రి

ఆలోచిస్తున్న నేపధ్యంలో గోదావరి డెల్టాని ఆధునీకరించాల్సిన అవసరం ఉంది. అటువంటి ప్రతిపాదన ఏదైనా ఉందా అని సభ ద్వారా గౌరవ మంత్రివర్యులను అడుగుతున్నానుగోదావరి డెల్టాలో 4216 కి మీ కెనాల్స్ ఉన్నాయి. 3616 కి మీ డ్రెయిన్స్ ఉన్నాయి. ఇందులో ఒక్క కిలోమీటర్ తూడు తీసిన పరిస్థితి గానీ, డీసిల్టింగ్ చేసిన పరిస్థితి గానీ గత ప్రభుత్వంలో లేదుగత ప్రభుత్వం లాకుల షట్టర్లకు కనీసం గ్రీజు పెట్టిన పరిస్థితి కూడా లేదుఈ పరిస్థితులలో గోదావరి డెల్టాను తప్పనిసరిగా ఆధునీకరించాలికాటన్ బ్యారేజ్ ద్వారా నేడు 10.50 లక్షల ఎకరాలు సాగు జరుగుతూ ఉంది. యేటా పదివేల కోట్ల ఆదాయం వస్తున్న నేపధ్యంలో బ్యారేజ్ కి ధవళేశ్వరం నుండి విజ్జేశ్వరం వరకూ ఏడు కిలోమీటర్ల పొడవునా 175 గేట్లు 22 స్లూయిజ్ లు ఉన్నాయి. ఈమొత్తం 197 లో 117 గేట్లు ప్రమాదకరంగా ఉన్నాయి అనేది సెంట్రల్ వాటర్ కమీషన్ రిపోర్టు. ఇప్పటికే ఈ ప్రభుత్వం రూ 150 కోట్లతో డ్యామ్ రీహెబిలిటేషన్ %డ% ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రాం పేరుతో ప్రతిపాదించారని సమాచారం ఉంది ఇది వాస్తవమేనా? వాస్తవం అయినచో ఎప్పటిలోగా ఈపనులు పూర్తి చేస్తారు? బ్యారేజ్ ని పరిరక్షించకపోతే ప్రమాదం పొంచి ఉందిలిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ చాగల్నాడు, వెంకటనగర్, పుష్కర ఎత్తిపోతల పధకాలను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసారు. వాటిని పునరుద్దరించే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా తెలియజేయవలసిందిగా కోరుచున్నాను

# గ్యాస్ బుక్ చేసుకున్న 48 గంట ల లోపు గ్యాస్ సిలిండర్ డెలివరి ఇవ్వాలి

## డెలివరి చేసే క్రమంలో ఎటువంటి అదనపు రుసుం వసూలు చెయ్యరాదు :జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



రాజమహేంద్రవరం (రాయల్ జర్నలిజం)మార్చి , 3 : గ్యాస్ బుక్ చేసుకున్న 48 గంటల లోపు గ్యాస్ సిలిండర్ డెలివరీ ఇవ్వాలని , డోర్ డెలివరీ కోసం అదనపు సొమ్ము డిమాండ్ చెయ్యవద్దు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో గ్యాస్ డీలర్లతో ఏజెన్సీస్‌ప్రతి నిధులతోసమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ పీ ప్రశాంతి మాట్లాడుతూ దీపం 2 పథకం ద్వా రా వినియోగ దారులు గ్యాస్ బుక్ చేసుకున్న 48 గంటల లోపు తప్పనిసరిగా గ్యాస్ సిలిండర్ డోర్ డెలివరీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్యాస్ డెలివరీ చేసిన తదనంతరం 48 గంటలలోపు సబ్సిడీ సొమ్ము వినియోగదారులకు బ్యాంకు అకౌంట్లో పడిందా లేదా అని డీలర్స్ తప్పని సరిగా తనిఖీ చేసుకోవా లన్నారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసిన బాయ్స్ బిల్లు సొమ్ము కా కుండా ఎక్కువ సొమ్ము డిమాండ్ చేయకుండా ఎప్పటికప్పుడు డీలర్లు పరిశీలించు కోవాలన్నారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసిన తరువాత బాయ్స్ బిల్లు సొమ్ము కంటే ఎక్కువ సొమ్ము వసూలు చేయకూడదని డె లివరీ బాయ్స్ కి కౌన్సిలింగ్ డీలర్స్ ఇవ్వాలన్నారు.48 గంటల్లో గ్యాస్ డెలివరీ ఇచ్చిన తదనంతరం రసీదులు ఇస్తున్నారా లేదా తనిఖీ చేసుకో వాలని గ్యాస్ డీలర్లకు తెలిపారు. జిల్లాలో దీపం 2 పథకం ద్వారా 408 మంది లబ్ధిదా రులకు సబ్సిడీ పొందలేదని, త్వరితగతిన సబ్సిడీ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటా మని జిల్లా కలె క్టర్ తెలిపారు. జిల్లాలో 43 గ్యాస్ ఏజన్సీలు ఉన్నా యని తెలిపారు. 28 హెచ్పిసిసి, ఐఓపి సీ 12, బీపీ సీసీ 43 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో డీఎస్ఓ, ఎం. నాగాంజనేయులు, హెచ్.పీ గ్యాస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, వీకే రామారావు, హెచ్.పీ గ్యాస్, జిల్లా ప్రెసిడెంట్, ఎం అప్పాజీ, హెచ్.పీ గ్యాస్ డీలర్స్, వి దుర్గాప్రసాద్, ఎస్. శివకుమార్ , ఎన్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రక కాకినాడ పురపాలక భవనాన్ని పరిరక్షించాः పౌరసంక్షేమసంఘం వినతి



కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 3 : 159 సంవత్సరాల ఘనచరిత్ర కలిగిన కాకినాడ పురపాలక పూర్వసమావేశ మందిరం నేడు డంపింగ్ యార్డ్ తరహాగా బూత్ బంగ్లా గా మారిపోయిందని పౌర సంక్షేమ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. శతాధిక సంవత్సరాల క్రితం ఫ్రెంచ్ డచ్ బ్రిటీష్ వారు పరిపాలించిన హయాంలో ప్రఖ్యాతి రాతి కట్టడంతో పటిష్టంగా నిర్మించిన పురపాలక సమావేశ మందిర భవనం జిల్లా కలెక్టరేట్ నిర్మాణ హయాంలోనే నిర్మించ బడిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 19సంవత్స రాల క్రితం రూ.2కోట్లు వెచ్చించి పురావస్తు భవనాన్ని కాపాడటానికి అప్పటి ఎమ్మెల్యే ముత్తా గోపాలకృష్ణ ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. గత పదేళ్లుగా కార్పోరేషన్ ఉన్నతాధి కారులెవరూ ఇక్కడి సినిమారోడ్ లోని కార్యాలయ భవనాల్లో వుండక పోవడం వలన ఆవరణ యావత్తూ డంపింగ్ యార్డ్ గా మారిందన్నారు. అసాంఘిక శక్తులు రాత్రివేళల్లో ఇక్కడి కార్యాలయం లోపల ఆనంద భారతి గ్రౌండ్ ను అడ్డాగా చేసుకుని మద్యం మాదక ద్రవ్యాలు సేవిస్తున్న దుస్థితి ఏర్పడిందన్నా రు. అసాంఘిక కృత్యాలు కూడా జరుగుతున్నా యన్నారు. పురాతన భవనం కు చెందిన రాతి కట్టడం చెక్కు చెదర లేదని పై కప్పు చుట్టూ పూర్తి స్థాయిగా శిథిలం అవ్వడం వలన పలు చోట్ల కూలిపోయిందని పూర్తిగా వర్షం కురిసే దుస్థితి వుందన్నారు. ఇలాగే వదిలేస్తే రానున్న భారీ వర్షాలకు పైకప్పు పూర్తిగా నేల మట్టం అవుతుంద న్నారు. ప్రత్యేక అధికారి కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వేంకటేశ్వర రావు (కొండబాబు) రూరల్ ఎమ్మెల్యే పంతం వేంకటేశ్వర రావు (నానాజీ) ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి పొంగూరు నారాయణ జిల్లా మంత్రి డిప్యూటీ సి ఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష సందర్శన చేసి చారిత్రాత్మక పురపాలక మందిర నిర్మాణం పరిరక్షించే చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లకు వినతిపత్రాలు పంపించడం ద్వారా నగర చరిత్రను సంరక్షిం చాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు కోరారు. 1947 కి ముందు జవహర్ లాల్ నెహ్రూ సరోజినీ నాయుడు దుర్గాబాయి దేస్ ముఖ్ వంటి జాతీయ స్వాతంత్ర్య సమర యోధులు దామోదరం సంజీవయ్య మర్రి చెన్నారెడ్డి ఎన్ టి రామారావు వంటి ప్రసిద్ధ మాజీ ముఖ్యమంత్రులను పౌరసన్మానాలతో సత్కరించు కున్న చారిత్రాత్మక ప్రదేశమన్నారు. స్వాతంత్ర్య సమరంలో గాంధీ నగర్ పార్కులో సిద్ధమైన సమావేశానికి ముందుగా బులుసు సాంబమూర్తి ప్రసిద్ధజాతీయ నేతలతో అజెండా సమావేశం నిర్వహణకు పురపాలక సమావేశ హాలులో కొలువైన గొప్పప్రదేశ మని ప్రధాని పి వి నరసింహారావు విదేశాంగ మంత్రిగా ఉన్న హయాంలో ఇక్కడే సత్కారం అందుకున్నారని తెలిపారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో"ప్రపంచ వినికిడి" దినోత్సవం సంధర్భంగా ఉచిత వైద్య శిబిరం




కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 3 : స్థానిక దేవాలయం వీధి లో ఉన్న విజయ చెవి ముక్కు గొంతు వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ వినికిడి దినోత్సవం సంధర్భంగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ"ప్రతి సంవత్సరం మార్చి 3వ తేదీన ప్రపంచ వినికిడి దినోత్సవం జరుపుకుంటారని, ఇది వినికిడి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడానికి రిమైండర్‌గా పనిచేస్తుందని,వినికిడి లోపాలను ముందస్తుగా గుర్తించడం, నివారణ మరియు చికిత్స యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం , ఈ రోజు ప్రోత్సహిస్తుందని అన్నారు.ఈ రోజున నిర్వహించిన వినికిడి పరీక్ష లలో 42 మందికి పరీక్షలు నిర్వహించామని, అవసరమైన వారికి వినికిడి యంత్రాలు అందచేస్తామని తెలిపారు. ప్రముఖ ముక్కు చెవి గొంతు వ్యాధుల వైద్య నిపుణులు డా సంతోష్ మాట్లాడుతూ" మన దైనందిన జీవితంలో వినికిడి కీలక పాత్ర పోషిస్తుంది, ఒకరితో ఒకరు సంభాషించడానికి, కనెక్ట్ అవ్వడానికి మరియు జీవితాన్ని పూర్తిగా ఆస్వాదించడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. వినికిడి పరికరాలలో మూడు రకాలు ఉన్నాయని చెవి వెనుక (బి టి ఈ ) : అన్ని వయసుల వారికి వర్తిస్తుందని అని ఇన్-ది-ఇయర్ (ఐ టి ఈ ) : కస్టమ్-ఫిట్ మరియు ఆమోద్యకరమైనదనికంప్లీట్లీ-ఇన్-ది-కెనాల్ (సి ఐ సి ) : దాదాపు కనిపించదు, తేలికపాటి వినికిడి లోపానికి ఉత్తమమైనదని తెలిపారు.సరైన అలవాట్లను అలవర్చుకో వడం ద్వారా, మీరు వినికిడిని కాపాడుకోవ చ్చు మరి యు దీర్ఘకాలిక నష్టం ప్రమాదాన్ని తగ్గిం చవచ్చని, బిగ్గరగ శబ్దలకి బహిర్గతం కాకుండా ఉండటంవినికిడి రక్షణ పరికరాలను ఉపయోగించడం క్రమం తప్పకు ండా వినికిడి పరీక్షలు చేయించుకోవడం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా నిరోషా, డా సిరాజ్, డా శ్రీవల్లి ,ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు పనులపై నివేదిక ఇవ్వండి

## అటవీశాఖాధికారులకు ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆదేశం




**విజయనగరం,**(రాయల్ జర్నలిజం)అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో కొండ శిఖర చిన్నకోనల తదితర గ్రామాలరోడ్డు నిర్మాణానికి అటవీశాఖ అధికారులు సహకరించాలనిరాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆదేశించారు. "రోడ్డు పనులను అటవీశాఖాధికారులు ఆటంకపరుస్తున్నారం టూ గిరిజనుల నిరసన చేపట్టిన విషయమై వచ్చిన పత్రికా కథనాలపై కమిషన్ చైర్మన్ శంకరరావు స్పందించారు. అనంతగిరి మండలం నాన్‌షెడ్యూల్ రొంపల్లి పంచాయతీ పరిధి కొండ శిఖరగ్రామాలైన చిన్నకోనల, భూరిగా, వనిజతో పాటు ఎన్ ఆర్ పురం పంచాయతీ పరిధి మరో ఐదు గ్రామాలకు రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసినప్పటికీ అటవీశాఖ అభ్యంతరం తెలుపుతోందంటూ చిన్నకోనల, వనిజ గ్రామాల వద్ద గిరిజనులు నిరసన ప్రదర్శనలు చేపట్టారు.ఆయా రోడ్లకు నిధులు మంజూరు , తదనంతరం అటవీశాఖ అభ్యంతరాలపై కమిషన్ కు నివేదిక సమర్పించాలని చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు సంబంధిత అధికారులకు ఆదేశించారు.గిరిజనుల జీవనానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై అలసత్వం వహించరాదన్నారు.

# భారీగా మహిళా దినోత్సవ ఏర్పాట్లు

## వందలాది మందికి సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది : జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం**(రాయల్ జర్నలిజం): ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 8న నిర్వహించే మహిళా దినోత్సవానికి భారీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఆ రోజున వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా పెద్ద ఎత్తున మహిళలకు లబ్ది చేకూర్చే పథకాలను పంపిణీ చేయాలని సూచించారు. మహిళా దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్లో వివిధ శాఖల అధికారులతో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయా శాఖల ద్వారా చేయబోయే సంక్షేమ కార్యక్రమాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సుమారు 4 వేల మంది మహిళలతో రాజీవ్ స్టేడియంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఎంపిక చేసిన సుమారు వెయ్యి మందికి ఎన్‌ఏటిఎస్ శిక్షణా కార్యక్రమాన్ని మార్చి 8న ప్రారంభించాలని సూచించారు. డిఆర్‌డిఏ ద్వారా సుమారు రూ.121 కోట్లు, మెప్మా ద్వారా రూ.20 కోట్లు విలువైన బ్యాంకు లింకేజీని అందజేయాలని చెప్పారు. మెప్మా ద్వారా 100 జీవనోపాధి యూనిట్ల పంపిణీకి చేర్పాట్లు చేయాలన్నారు. వివిధ రంగాల్లో ప్రసిద్ధి చెందిన నలుగురు మహిళలను సన్మానించేందుకు ఏర్పాటు చేయాలని చెప్పారు. 50 ఎంఎస్ఎంఈ యూనిట్లను గ్రౌండింగ్ చేయనున్నట్లు చెప్పారు. పిఎం విశ్వకర్మ పథకం క్రింద 97 యూనిట్లను, 150 మందికి నైపుణ్య శిక్షణా కార్యక్రమాన్ని, స్టాండప్ ఇండియా క్రింద 50 మందికి, ముద్ర క్రింద 150 మందికి రుణాలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, మెప్మా పిడి సత్తిరాజు, ఎల్‌డిఎం మూర్తి, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జీవనరాణి, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**కొయ్యూరు,**(రాయల్ జర్నలిజం) కొయ్యూరు సీఐ పివీ. రమణ , మరియు ఎస్ఐ కిషోర్ వర్మ , అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం గవర్నమెంట్ హై స్కూల్, మరియు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థి, విద్యార్థులకు ఎస్సే రైటింగ్ నిర్వహించారు. ఆపై బహుమతులు ఇవ్వడం జరిగినది. విద్యార్థులకు కొత్తగా వచ్చిన మోటార్ వాహన చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.

# గ్యాస్ బుక్ చేసుకున్న 48 గంటల్లోపు గ్యాస్ సిలిండర్ డెలివరి ఇవ్వాలి

## డెలివరి చేసే క్రమంలో ఎటువంటి అదనపు రుసుం వసూలు చెయ్యరాదు: జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం,**(రాయల్ జర్నలిజం) గ్యాస్ బుక్ చేసుకున్న 48 గంటలలోపు గ్యాస్ సిలిండర్ డెలివరీ ఇవ్వాలన్నారు జిల్లా కలెక్టర్. డోర్ డెలివరీ కోసం అదనపు సొమ్ము డిమాండ్ చెయ్యవద్దన్నారు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో గ్యాస్ డీలర్లతో ఏజెన్సీస్‌ప్రతి నిధులతోసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పీ ప్రశాంతి మాట్లాడుతూ, దీపం 2 పథకం ద్వా రా వినియోగ దారులు గ్యాస్ బుక్ చేసుకున్న 48 గంటల లోపు తప్పనిసరిగా గ్యాస్ సిలిండర్ డోర్ డెలివరీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్యాస్ డెలివరీ చేసిన తదనంతరం 48 గంటలలోపు సబ్సిడీ సొమ్ము వినియోగదారులకు బ్యాంకు అకౌంట్లో పడిందా లేదా అని డీలర్స్ తప్పని సరిగా తనిఖీ చేసుకోవా లన్నారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసిన బాయ్స్ బిల్లు సొమ్ము కా కుండా ఎక్కువ సొమ్ము డిమాండ్ చేయకుండా ఎప్పటికప్పుడు డీలర్లు పరిశీలించు కోవాలన్నారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసిన తరువాత బాయ్స్ బిల్లు సొమ్ము కంటే ఎక్కువ సొమ్ము వసూలు చేయకూడదని డె లివరీ బాయ్స్ కి కౌన్సిలింగ్ డీలర్స్ ఇవ్వాలన్నారు.48 గంటల్లో గ్యాస్ డెలివరీ ఇచ్చిన తదనంతరం రసీదులు ఇస్తున్నారా లేదా తనిఖీ చేసుకోవాలని గ్యాస్ డీలర్లకు తెలిపారు. జిల్లాలోదీపం 2 పథకం ద్వారా 408 మంది లబ్ధిదారులకు సబ్సిడీ పొందలేదని, త్వరితగతిన సబ్సిడీ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలె క్టర్ తెలిపారు. జిల్లాలో 43 గ్యాస్ ఏజన్సీలు ఉన్నా యని తెలిపారు. 28 హెచ్పిసిసి, ఐఓపి సీ 12, బీపీ సీసీ 43 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ, ఎం. నాగాంజనేయులు, హెచ్.పీ గ్యాస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, వీకే రామారావు, హెచ్.పీ గ్యాస్, జిల్లా ప్రెసిడెంట్, ఎం అప్పాజీ, హెచ్.పీ గ్యాస్ డీలర్స్, వి దుర్గాప్రసాద్, ఎస్. శివకుమార్, ఎన్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోపు పరిష్కారాలను అందించండి

## అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు ,**(రాయల్ జర్నలిజం)నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లనుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలకు నిర్దేశించిన గడువులోపు పరిష్కారం అందించాలని అధికారులను అదనపు కమిషనర్ వై.ఓ. నందన్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లా డుతూ టిడ్కో గృహాలు క్యాన్సిల్ అయిన వారికి వారు చెల్లించిన మొత్తా లను తిరిగి చెల్లించడంతోపాటు, ఆయా గృహాలను నూతన లబ్ధిదా రులకు కేటాయించనున్నామని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగా నికి సంబంధించి ప్రజలనుంచి ఎక్కువగా రోడ్ల మరమ్మతు పనులు, నూ తన రోడ్ల మంజూరు, నూతనంగా డ్రైను కాలువల నిర్మాణం కోసం విజ్ఞా పనలు అందుకున్నామని తెలిపారు. రెవెన్యూ విభా గానికి సంబంధించి అసెస్మెంట్ నెంబర్లలో చిన్నపాటి సవరణలు, మార్పు, చేర్పులను గురించి ఎక్కువగా వినతులు అందుకున్నామని వెల్లడిం చారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి రోడ్డు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల గురించి, మార్టగేజ్ విడుదల గురించి అర్జీలు అందు కున్నామని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశా లపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుం డా శాశ్వత పరి ష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమ యంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్ - 9, హౌసింగ్ - 17, టౌన్ ప్లానింగ్ - 9, రెవెన్యూ - 1, పబ్లిక్ హెల్త్ - 4, డి.ఈ.ఓ - 1, మొత్తం - 41 ఫిర్యాదు లను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖా ధికారి డాక్టర్ చైతన్య, సి.పి పద్మజ, మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్




**పార్వతీపురం,**(రాయల్ జర్నలిజం) జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణపై సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళలందరిని భాగస్వాములను చేయాల న్నారు. ప్రేరణ సఖీ కింద ప్రభుత్వ శాఖల్లో ఉన్నత పదవులు అధిరోహించిన మహిళలు, పారిశ్రామిక వేత్తలు, విద్యావేత్తలు, క్రీడలు, వ్యవసాయంలో రాణించిన మహిళలు, సంగీత కళాకారులు, పారిశుద్ధ్యం, ఆశా, వైద్య రంగంలో విశేష సేవలు అందించిన మహిళ లను గుర్తించాలని అన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొంది ఆర్థికంగా ఎదిగిన మహిళలను కూడా పరిగణలోకి తీసుకోవాలని, ఆ మహిళల ద్వారా ఇతరులు ప్రేరణ పొందాలని అన్నారు. మహిళల ఎంపికలో అన్ని నియోజక వర్గాల్లోని ఎస్సీ, ఎస్టీ, ఇతర వర్గాలకు అవకాశం కల్పించాలని సూచించారు. ఇందుకు ఒక కమిటీని నియమించి ఎంపికను చేపట్టాలన్నారు. గత మహిళా దినోత్సవం నుంచి ఈ మహిళా దినోత్సవం వరకు మహిళలు సాధించిన ప్రగతి,ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ప్రాధాన్యతను వివరించాలన్నారు. మహిళలు తయారుచేసే అన్ని రకాల ఉత్పత్తులు, తినుబండారాలు వంటి స్టాల్స్ ఏర్పాటు కావాలని పేర్కొన్నారు. మహిళల్లో అనిమియా నివారణకు జిల్లా యంత్రాంగం చేపడుతున్న న్యూట్రి కిట్స్ పంపిణీ, పాఠశాల స్థాయిలో విద్యార్థినుల ఆరోగ్యం కొరకు ఏర్పాటు చేసిన భవిత, అంగన్వాడీ, పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్ తదితర అంశాలు ఆవిష్కృతం కావాలని పిలుపునిచ్చారు. వృత్తి నైపుణ్యంపై భవిష్యత్తులో మహిళలకు ఇవ్వబోయే శిక్షణలు, మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని వివరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 4న హెల్తీ ఉమెన్.. హ్యాపీ ఉమెన్ పేరిట యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలు చేపట్టాలని, మండల స్థాయి విజేతలకు ఈ నెల 6వ తేదీన, జిల్లా స్థాయిలో 7వ తేదీన అవార్డులు ప్రధానం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత,జిల్లా మహిళా, శిశు సంక్షేమాధికారి టి.కనకదుర్గ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు వై.సత్యంనాయుడు, మెప్మా పథక సంచాలకులు కె.శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి. కరుణాకర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్.రమేష్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో అమ్మవారి నూరవ వార్షికోత్సవం

## ఈ నెల 14 నుండి శ్రీ కనక దుర్గ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి తిరునాళ్ళు

## రెడ్డి గణపవరంలో గతేడాది సాగిన నూతన ఆలయ ప్రారంభోత్సవం.. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



రెడ్డి గణపవరం లో శ్రీ కనక దుర్గ అన్నపూర్ణ అమ్మవారి ఆలయం

**బుట్టాయగూడెం,**(రాయల్ జర్నలిజం) ఏజెన్సీలో ఇక గ్రామ దేవతల వరుస తిరునాళ్ళు సందడే సందడి నెలకొనబోతోంది. ముందుగా ఇదే నెలలో జీలుగుమిల్లిలో జగదాంబ తల్లి అమ్మవారి జాతర ఉత్సవాలు షురూ కాబోతున్నాయి. ఆ తర్వాత బుట్టాయగూడెం మండలం, రెడ్డి గణపవరం లో వేం చేసిఉన్న శ్రీ కనక దుర్గ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి తిరునాళ్ళు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్నాయి. దీనికి ఒకరోజు ముందుగా గుబ్బల మంగమ్మ తల్లి జాతర మహోత్సవాలు కూడా ఉన్నాయని తెలుస్తోంది. ఇంకా చిలకల గండి ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు కూడా సందడి గా మారబోతున్నాయి. ముందుగా ఈ నెల ఆరు నుండి జీలుగుమిల్లి మండల కేంద్రంలో జగదాంబ తల్లి అమ్మవారి జాతర ఉత్సవాలు షురూ కాబోతున్నాయి. ఆ తర్వాత 14 నుండి 18 వరకు రెడ్డి గణపవరం లో శ్రీ కనక దుర్గ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి వారి నూరవ వార్షికోత్సవం తిరునాళ్ళు ప్రతిష్టాత్మకంగా జరగనున్నాయి. ఇప్పటికే ఇందుకు సంబంధించి ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లలో ఉన్నట్టుగా తెలుస్తోంది. రెడ్డి గణపవరం లో జరిగే తిరునాళ్ళు ఎంతో ప్రత్యేకత తో కూడినవి. ఐదు రోజులపాటు జరిగే ఈ తిరునాళ్ళు జన సందోహంతో ఉంటాయి. గత ఏడాది ఇక్కడ నూతన ఆలయ నిర్మాణం చోటు చేసుకుంది. అందులో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కూడా అత్యంత వైభవంగా జరిగింది. అదే బాటలో ఈ ఏడాది కూడా తిరునాళ్ళు అంతకు మించి అన్నట్టుగా జరిపేందుకు రంగం సిద్ధం అవుతోంది. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ను ఆహ్వానిస్తూ ఆలయ కమిటీ బృందాలు వెళ్లి కలిశాయి. గతానికి భిన్నంగా మరింతగా శోభాయమానంగా తిరునాళ్ల జాతర లు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కుక్కునూరు వెళ్లే మార్గంలో వినాయక పురం సమీపాన ఉన్న చిలకల గండి ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు కూడా అత్యంత వైభవంగా జరగనున్నాయి. భక్తులు ఈ తిరునాళ్ల లో పెద్ద సంఖ్యలో పాల్గొంటూ మొక్కులు చెల్లిస్తారు.

# ఏపీలోని మహిళలకు ఉమెన్స్ డేకు స్పెషల్ గిఫ్ట్.. రెడీగా ఉండండి, కీలక ప్రకటన



అమరావతి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మహిళల రక్షణ కోసం ఉమెన్ సేఫ్టీ యాప్ పేరుతో మహిళా దినోత్సవంకు ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకురాబోతున్నారు. వారం రోజుల పాటూ ఏపీ ప్రభుత్వం 112, 181, 1098 తదితర హెల్ప్‌లైన్ల నంబర్లపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించనుంది. ఉమెన్ సేఫ్టీ యాప్‌ను అదనపు ఫీచర్లతో అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు డీజీపీ కార్యాలయం తెలిపింది. ప్రత్యేక మహిళా రక్షణ విభాగాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉమెన్స్ డే (అంతర్జాతీయ మహిళా దినోత్సవం) సందర్భంగా మహిళల కోసం స్పెషల్ గిఫ్ట్‌ను సిద్ధం చేస్తోంది. ఈ మేరకు రాష్ట్రంలో మహిళల రక్షణ కోసం 'ఉమెన్ సేఫ్టీ' యాప్‌ను సిద్ధం చేస్తోంది. ఈ యాప్‌లో అదనపు భద్రతా ఫీచర్లను అందుబాటులోకి తీసుకొస్తోంది.. అలాగే ప్రత్యేకంగా మహిళా పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఈ మేరకు డీజీపీ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. మార్చి 1 నుంచి 8వ తేదీ వరకు మహిళా సాధికారత వారోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళా సాధికారిక వారోత్సవం నిర్వహిస్తూ.. హెల్ప్‌లైన్ నంబర్లు 112, 181, 1098పై విస్తృత అవగాహన పెంచనున్నారు. ఈ వారోత్సవంలో భాగంగా పోలీసు వ్యవస్థపై అవగాహన, చర్చా వేదికలు, మహిళల భద్రతపై వీడియో ప్రదర్శన, పెయింటింగ్స్, మెడికల్ క్యాంపులు, స్వీయ రక్షణ, వ్యాసరచన పోటీలు, రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. ప్రతి జిల్లాలో బృందాలను పెట్టి నిఘా పెంచడంతో పాటుగా పోక్సో కేసుల్లో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా ప్లాన్ చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. పోలీసింగ్‌లో భాగంగా డ్రోన్ల వినియోగాన్ని మరింత పెంచాలి అంటున్నారు. సోషల్ మీడియాలో మహిళలను దూషించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అలాగే రాష్ట్రంలో మహిళల రక్షణం కోసం ప్రత్యేకంగా పోలీసు కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు.

**గత ప్రభుత్వం దిశ పేరుతో డ్రామాలు**

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అసలు లేని 'దిశ' చట్టం పేరుతో నాటకాలాడారని మండిపడ్డారు మాజీ మంత్రి పీతల సుజాత. గత ప్రభుత్వం ఆడబిడ్డల రక్షణకు చర్యలేమీ తీసుకోలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2025-26 బడ్జెట్‌ను మహిళాపద్దుగా వ్యాఖ్యానించారు.. మహిళా శిశుసంక్షేమానికి రూ.4,332 కోట్లు కేటాయించడం శుభపరిణామం అన్నారు. గత ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసింది అన్నారు.

# ఏపీలో ఆ ప్రభుత్వ ఉద్యోగులందరికి తీపికబురు.. నెల రోజుల పాటూ ఛాన్స్, కీలక ఆదేశాలు

అమరావతి : ఏపీ ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యలో పనిచేస్తున్న ముస్లిం ఉద్యోగులకు గంట వెసులుబాటు కల్పించింది. రంజాన్ సందర్భంగా ఒక గంట ముందు ఇంటికి వెళ్లేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నెల రోజుల పాటూ గంట ముందు ఇంటికి వెళ్లేందుకు అనుమతించింది ఏపీ ప్రభుత్వం.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. ఉద్యోగులకు తీపికబురు చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యలో పనిచేస్తున్న ముస్లిం ఉద్యోగులకు ఊరట దక్కింది. ఈ మేరకు రంజాన్ సందర్భంగా ఒక గంట ముందు కార్యాలయాలు, బడుల నుంచి వెళ్లేందుకు అనుమతించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం (మార్చి 2) నుంచి ఈనెల 30 వరకు ఈ అనుమతులు ఇచ్చారు. ఈ మేరకు జిల్లా విద్యాధికారులు, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు అనుమతులు ఇస్తూ ఆదేశాలివ్వాలని సూచించారు.గతంలోనే రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులు గంట ముందే వెళ్లేందుకు అనుమతించింది. రంజాన్ నెలలో ముస్లిం ఉద్యోగులు ఆఫీసులు, కార్యాలయాల నుంచి ముందే ఇళ్లకు వెళ్లిపోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ముస్లిం ఉద్యోగులు మార్చి 2వ తేదీ నుంచి మార్చి 30వ తేదీ వరకూ రంజాన్ మాసం మొత్తం గంట ముందుగానే ఇళ్లకు వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మేరకు ఉద్యోగులకు వెసులుబాటు కల్పించారు.మరోవైపు రంజాన్ నెల రోజులూ కఠోర ఉపవాస దీక్షలతో ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు ఫలించాలి అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. రంజాన్ నెలారంభం సందర్భంగా.. సీఎం ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దయతో అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు ఆకాక్షించారు. మరోవైపు ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు చంద్రబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలి అన్నారు. ముస్లింలు శనివారం సాయంత్రం పవిత్ర రంజాన్ మాసం ఆరంభ సంబరాలు చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం సోదరులు రంజాన్ మాసం ఉపవాసాలు, ప్రార్థనల్ని ప్రారంభించారు.రాష్ట్రంలో కొన్ని ప్రభుత్వ స్కూళ్లకు అనుబంధంగా ఇంటర్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు అధికారులు. ఆ పాఠశాలల విద్యార్థులకే సమీప ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో తొమ్మిదోతరగతి ఎఫ్-4 పరీక్షలు నిర్వహించుకోవడానికి అనుమతి ఉంది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారులు దీనిని గమనించాలని సూచించారు.. దానికి అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలి అన్నారు.

# ఏపీలో వారందరి అకౌంట్‌లలో డబ్బులు జమ.. ప్రతి నెలా రూ.10వేలు, రూ.5వేలు ఇస్తారు



అమరావతి : ఏపీ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది .. డబ్బుల్ని కూడా విడుదల చేసింది. ఇప్పుడు వారి బ్యాక్ అకౌంట్‌లలో డబ్బుల్ని జమ చేసుకుంటున్నారు. కూటమి ఎన్నికల సమయంలో రాష్ట్రవ్యాప్తంగా మసీదుల్లో పని చేస్తున్న ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనం అందిస్తామని చెప్పింది. ఈ మేరకు గతేడాది నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేసింది. ఈ మేరకు వారికి వేతనం అందిస్తున్నారు.. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో ఎన్నికల హామీని నెరవేర్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఇమామ్, మౌజన్‌ల గౌరవవేతనాలు అందించారు. రంజాన్ నెల ప్రారంభంకాగా.. రాష్ట్రవ్యాప్తంగా ఆయా మసీదుల్లో పని చేస్తున్న ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనాన్ని ఇచ్చేశారు. గతేడాది జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల వేతనాన్ని క్లియర్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇమామ్‌లకు నెలకు రూ.10 వేలు, మౌజన్‌లకు నెలకు రూ.5 వేలు చొప్పున ఇచ్చారు. ఈ గౌరవ వేతనాలకు సంబంధించి అక్రమాలకు తావు లేకుండా ఇమామ్‌లు, మౌజన్‌ల పేరుతో చెక్కు రూపంలో అందజేస్తున్నా రు.. వారు బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేస్తున్నారు. కాకపోతే మసీదుల్లో చెక్కు రూపంలో కాకుండా నగదు అందజేస్తున్నారు.. దీనిపై విమర్శలు వస్తున్నాయంటున్నారు.ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనానికి సంబంధించి జీవో నంబరు 21 ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డులో రిజిస్ట్రేషన్ చేసిన మసీదులకు మాత్రమే డబ్బుల్ని జమ చేస్తారు. ఈ మేరకు దీనికి సంబంధించిన వివరాలను 15 రోజుల్లోపు అందజేయాల్సి ఉంటుంది. ఒకవేళ వివరాలు అందజేయకపోతే ఇమామ్, మౌజన్‌లకు ఇచ్చే గౌరవ వేతనం చెల్లించరు.. వాయిదా వేస్తారు. మొత్తానికి రంజాన్ ప్రారంభంలోనే ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనాన్ని ప్రభుత్వం అందజేయడంపై ఆనందం వ్యక్తమైంది.2016లో అప్పటి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం గౌరవ వేతనం అందజేసింది. ఇమామ్‌లకు గౌరవ వేతనం కింద రూ.5 వేలు, మౌజన్‌లకు గౌరవ వేతనం కింద రూ.3 వేల చొప్పున మంజూరు చేసింది. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 2022లో రూ.10 వేలు, రూ.5 వేలుకు పెంచిన సంగతి తెలిసిందే. గౌరవ వేతనం చెల్లింపులు నాలుగైదు నెలలకొకసారి జరిగేవి.. గతేడాది ఏప్రిల్ నుంచి పెండింగ్‌లో పెట్టారు.. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ బకాయిల్ని చెల్లించింది.మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి మొదలైంది.. శనివారం నుంచి రంజాన్ మాసం ప్రారంభమైంది. ఈ మేరకు ముస్లిం సోదరులు ప్రార్థనలు, ఉపవాసాలు ప్రారంభమయ్యాయి. ఇప్పుడు ఇమామ్‌లు, మౌ జన్‌లకు గౌరవ వేతనం అందించడంతో ఆనందంలో ఉన్నారు.

# ఏపీలో విద్యార్థులకు శుభవార్త.. జూన్ నుంచి పక్కా, రెడీగా ఉండండి.. అవన్నీ ఉచితంగానే



అమరావతి : ఏపీలో విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ఈ మేరకు ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో.. మంత్రి నారా లోకేష్ గారు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంతో పాటుగా హాస్టల్స్‌లో చదివే విద్యార్థులకు ఇకపై సన్న బియ్యం వినియోగాన్ని ప్రతిపాదించారు. ప్రాంతాల వారీగా పిల్లలు ఇష్టపడి తినేలా మెనూలో మార్పులతో పాటుగా సన్న బియ్యంతో భోజనం అందించనున్నారు. ఈ మేరకు మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి సన్న బియ్యంపై కీలక ప్రకటన చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది.. అమలుకు ముహూర్తం ఫిక్స్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్స్‌లోని విద్యార్థులకు సన్నబియ్యం (బీపీటీ రకం)తో భోజనాన్ని అందించనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సన్నబియ్యతో భోజనం అమలు చేస్తామని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. మంచి భోజనంతో పాటుగా ప్రతి హాస్టల్‌లో తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని కూడా ప్రకటించారు. విద్యార్థులకు ట్రంకుపెట్టెలు, దుప్పట్లు, తువాళ్లు సరైన సమయానికే అందిస్తామంటున్నారు. హాస్టల్స్‌లోని పేద విద్యార్థులకు ప్రభుత్వం గార్డియన్‌గా ఉంటుందని చెప్పారు మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి. పది, ఇంటర్ పరీక్షలు ఉండటంతో మంత్రి ప్రకాశం జిల్లా తూర్పునాయుడుపాలెంలోని తన నివాసం నుంచి హాస్టల్స్‌లో విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. 'ఏపీ ప్రభుత్వం ప్రధానంగా విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్ భవనాల మరమ్మతులకు రూ.143 కోట్లు కేటాయించింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులందరూ ఉన్నతస్థాయికి చేరాలి. తల్లిదండ్రుల ఆశల్ని నెరవేర్చేలా పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలి. సంక్షేమాధికారులు, వార్డెన్లు ప్రతి ఒక్క విద్యార్థిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు హాస్టల్స్‌లో అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తాము' అన్నారు మంత్రి.హాస్టల్స్ మాత్రమే కాదు.. రాష్ట్రంలో స్కూల్, కాలేజీ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా భోజనం అందిస్తున్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్కూల్స్, కాలేజీల్లో విద్యార్థులకు మరింత నాణ్యతగా భోజనం అందిస్తామంటున్నారు అధికారులు. అందుకే ఇటీవల కేబినెట్ భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. సన్న బియ్యంతో విద్యార్థులకు భోజనం అందించాలని నిర్ణయించారు.. ఇప్పటికే ప్రాంతాల వారీగా విద్యార్థులకు ఇష్టమైన మెనూలు ఫైనల్ చేసి భోజనం అందిస్తున్నారు. అయితే కొందరు విద్యార్థులు మాత్రం బియ్యం బాగాలేవనే కారణంతో అక్కడక్కడా స్కూళ్లలో 15 శాతం మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయకుండా ఇళ్లకు వెళ్లిపోతున్నారని చెబుతున్నారు. తాజా నిర్ణయంతో విద్యార్థులు ఆసక్తిగా పాఠశాలకు వస్తారని, మధ్యాహ్న భోజనం చేస్తారని అధికారులు భావిస్తున్నారు.

# విశాఖపట్నంవాసులకు సూపర్ న్యూస్.. ఇక నో టెన్షన్, ఈ నెలలో పక్కా!



విశాఖపట్నం: రుషికొండ బీచ్‌కు 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపు రద్దైన సంగతి తెలిసిందే. ఈ మేరకు బీచ్‌లో ఎగురవేయాల్సిన జెండాలను పర్యాటక శాఖ అధికారులు కిందకు దించేశారు. గత నెల 13న నిర్వహణ అధ్వానంగా ఉన్న చిత్రాలతో కొందరు డెన్మార్క్ సంస్థకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తాత్కాలికంగా 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపును రద్దు చేశారు. అయితే ఈ అంశంపై పర్యాటకశాఖ స్పందించింది.. క్లారిటీ ఇచ్చింది.విశాఖపట్నంలో ఉన్న రుషికొండ బీచ్ ప్రతిష్టాత్మకమైన బ్లూ ఫ్లాగ్ గుర్తింపు కోల్పోయింది. డెన్మార్క్‌కు చెందిన ఎఫ్ఈఈ (ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ సంస్థ) ఈ నిర్ణయం తీసుకుంది. రుషికొండ బీచ్ నిర్వహణ అధ్వానంగా ఉందంటూ వచ్చిన ఫిర్యాదులతో ఈ నిర్ణయం తీసుకున్నారట. అయితే పర్యాటక శాఖ అధికారుల మధ్య సమన్వయ లోపంతోనే ఇలా జరిగిందని.. బీచ్ నిర్వహణను ప్రైవేట్ సంస్థకు వదిలేయడం కూడా కారణం అంటున్నారు.విశాఖపట్నం రుషికొండ బీచ్‌కు బ్లూఫ్లాగ్ గుర్తింపు రద్దు అంశంపై పర్యాటకశాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. బ్లూఫ్లాగ్ గుర్తింపు ఉపసంహరణ తాత్కాలికమేనని, త్వరలో పునరుద్ధరిస్తారని తెలిపారు. త్వరలోనే రుషికొండ బీచ్‌లో ప్రమాణాలను పెంచుతామని.. మళ్లీ బ్లూఫ్లాగ్ గుర్తింపు వస్తుందంటున్నారు. ఈ సర్టిఫికెట్ ఉపసంహరణ తాత్కాలికమేనని చెబుతున్నారు.. ఈ నెల 4న భద్రతా ఆడిట్ తర్వాత బ్లూఫ్లాగ్‌ను పునరుద్ధరించే అవకాశం ఉందంటున్నారు అధికారులు . ఈ ఏడాది జనవరిలో బీచ్‌కు అధిక సంఖ్యలో పర్యాటకులు రావడాన్ని బ్లూఫ్లాగ్ ఇండియా ఆపరేటర్ గుర్తించారు. ఈ మేరకు అత్యవసర చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యాటకులు పెరగడం, ట్రాఫిక్ సమస్యల కారణంగా ఆ అంశాలపై ఫోకస్ పెట్టాలన్నారు. గత నెల 17న కలెక్టర్ ఆధ్వర్యంలో బీచ్ నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు బీచ్‌లో చేపట్టాల్సిన పనులపై చర్చించి 70%శాతం పనులు క్షూడా పూర్తి చేశారు. మిగిలినవి త్వరలోనే పూర్తిచేసి ఈ నెలలో బ్లూఫ్లాగ్ మళ్లీ వస్తుందంటున్నారు.2020లో రుషికొండ బీచ్‌కు ఎఫ్ఈఈ సంస్థ బ్లూ ఫ్లాగ్ గుర్తింపు వచ్చింది. రాష్ట్రంలో రుషికొండ బీచ్‌కు మాత్రమే ఈ గుర్తింపు ఉంది. అయితే బ్లూఫ్లాగ్ గుర్తింపు ఇచ్చే డెన్మార్క్‌కు చెందిన ఎఫ్ఈఈ కొన్ని నిబంధనలు విధించింది. బీచ్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాల్సి ఉంటుంది. బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచుతూ.. నీటి నాణ్యత, భద్రత, పర్యావరణ నిర్వహణను పక్కాగా పాటించాల్సి ఉంటుంది. అలాగే మౌలిక వసతులు కూడా ముఖ్యమే. గతేడాది 2024-25కు సంబంధించి బ్లూఫ్లాగ్ గుర్తింపు కోసం దరఖాస్తు చేయడంతో ఎఫ్ఈఈ రెన్యువల్ చేసిన సంగతి తెలిసిందే.కొద్దిరోజుల క్రితం ఎఫ్ఈఈకి ఫిర్యాదులు అందాయి. రుషికొండ బీచ్‌లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని.. బీచ్‌లో వ్యర్థాలు పేరుకుపోయాయని, సీసీ కెమెరాలు పనిచేయట్లేదని, వాష్‌రూమ్‌లు సరిగా లేవని, కుక్కలు వస్తున్నాయని, దుస్తులు మార్చుకునే గదులు అధ్వానంగా ఉన్నాయని ఫొటోలతో సహా ఫిర్యాదు చేశారు. ఆ వెంటనే ఎఫ్ఈఈ బ్లూ ఫ్లాగ్ గుర్తింపును తాత్కాలికంగా రద్దు చేసింది.. ఈ మేరకు గతె నెలలో కలెక్టర్‌కు మెయిల్ ద్వారా సమాచారం పంపించారు. ఈ మేరకు బీచ్‌లో బ్లూ ఫ్లాగ్ గుర్తించినట్లుగా ఎగురవేసే జెండాలను దించేయాలని సూచించింది సదరు సంస్థ. అలాగే ఈ విషయాన్ని నోటీసు బోర్డులో కూడా ప్రస్తావించాలని సూచించారు. బ్లూఫ్లాగ్ గుర్తింపు రద్దు విషయం తెలియడంతో సీఎస్ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ ఆ వివరాలు పంపించారు. ఈ మేరకు దిద్దుబాటు చర్యలు కూడా చేపట్టింది ప్రభుత్వం.

# మరో అరగంటలో పండంటి బిడ్డతో కోడలు అత్తారింటికి.. అంతలోనే విషాదం




అమరావతి : డెలివరీ కోసం పుట్టింటికి వెళ్లిన కోడలు.. పండంటి బిడ్డతో మరో అరగంటలో తమ ఇంట్లో అడుగుపెడుతుందని ఎదురుచూస్తున్నారు అత్తింటివారు. కానీ అంతలోనే అనుకోని విషాద వార్త వినాల్సి వచ్చింది. బిడ్డను తీసుకొని తొలిసారి అత్తింటికి వస్తున్న సందర్భంలో.. హారతి ఇచ్చి ఇంట్లోకి ఆహ్వానించాలి అని అనుకుంటున్న తరుణంలో.. కారు రూపంలో వచ్చిన మృత్యువు తల్లి.. మూడు నెలల చిన్నారిని బలి తీసుకుంది. అనంతపురం జిల్లా రాయంపల్లికి చెందిన సరస్వతి.. డెలివరీ కోసం పుట్టిల్లు మార్తాడు వచ్చింది. రెండవ కాన్పు అయిన సరస్వతికి ఆడబిడ్డ జన్మించింది. మూడు నెలల తర్వాత పుట్టింట్లో వడి బియ్యం తీసుకుని బాలింత సరస్వతి.. చిన్నారి విద్య శ్రీ తో పాటు తన అక్కా, చెల్లెలు అయిన నీలమ్మ, యోగేశ్వరితో అత్తారింటికి ఆటోలో బయలుదేరింది. మరో అరగంటలో సరస్వతి మూడు నెలల చిన్నారిని తీసుకుని అత్తారింట్లోకి అడుగుపెడుతున్న సంతోషం.. కాస్తా ఆ ఇంట్లో విషాదాన్ని నింపింది. కూడేరు మండలం కమ్మూరు వద్ద అక్క, చెల్లెల్లు సరస్వతి, నీలమ్మ, యోగేశ్వరి ప్రయాణిస్తున్న ఆటోను బళ్లారి వైపు నుండి అనంతపురం వైపు వస్తున్న కారు ఢీకొట్టింది.వేగంగా వచ్చిన కారు ఆటోను ఢీకొట్టడంతో ఆటోలో ఉన్న బాలింత సరస్వతి మూడు నెలల చిన్నారి విద్య శ్రీ అక్కడికక్కడే మృతి చెందారు. సరస్వతి అక్క చెల్లెలు అయిన నీలమ్మ, యోగేశ్వరి ఆసుపత్రికి తీసుకు వెళ్లే లోపల చనిపోయారు. ఆటోలో ప్రయాణిస్తున్న మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. తల్లి పొత్తిళ్లలో ఉన్న చిన్నారితోపాటు.. తల్లి సరస్వతి మృతి చెందడం.. స్థానికంగా ఉన్న వారందరినీ కలచివేసింది.ఇలా ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కచెల్లెళ్లు.. మూడు నెలల చిన్నారి మృతి చెందడం ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మరో అరగంటలో పండంటి బిడ్డతో బాలింత సరస్వతి ఇంటికి చేరుకుంటుంది అనగా.. కారు రూపంలో మృత్యువు కబళించింది.

# కారులోనే సెటప్.. పోలీసులకు సమాచారం.. వెళ్లి చూడగా స్టన్..



ఖమ్మం : జిల్లా చింతకాని మండలం కొదుమూరులో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠాను టాస్క్ ఫోర్స్ పోలీసులు మాటు వేసి పట్టుకున్నారు. ఆర్ఎంపీల ముసుగులో ఒక కారు ఏర్పాటు చేసుకుని.. అందులోనే అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ సెటప్ చేసుకున్నారు. ముందుగానే ఆ ఊరులోని గర్భిణీల లిస్ట్ తెలుసుకొని..ఆ గ్రామానికి వెళ్లి ఏమి తెలియనట్లు..గుట్టు చప్పుడు కాకుండా కారులోనే గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు.పుట్టబోయే బిడ్డ ఆడ లేదా మగ అని తెలుసుకొని ఆడపిల్ల అయితే అబార్షన్ చేయించుకునే అవకాశం మా దగ్గర ఉందని చూడా చెబుతున్నారు. స్కానింగ్ ద్వారా పరీక్షలు నిర్వహించి, ఏమీ తెలియని అమాయకులైన మహిళలను వలలో వేసుకొని లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు..ఒక్కో పరీక్షకు రూ 10 వేల నుంచి 30 వేల వరకు వసూలు చేస్తున్నారు. వాస్తవానికి వైద్య ఆరోగ్య శాఖ కూడా ఎలా పడితే అలా స్కానింగ్ వంటి పరీక్షలు చేపట్టడం లేదు. గర్భిణీలు ఆసుపత్రులకు వెళ్లినప్పుడు బేబీ హెల్త్ అండ్ గ్రోత్ ప్రొగ్రెస్ తెలుసుకునేందుకు అవసరాన్ని బట్టి వైద్యులు స్కానింగ్ సూచిస్తారు. ఆ రిపోర్టులు చూసి.. పెరుగుతుంది అమ్మాయి లేదా అబ్బాయి అన్న విషయం డాక్టర్లు కానీ ,స్కానింగ్ సెంటర్ యజమానులు ఎక్కడా చెప్పకూడదు. ఇది పెద్ద క్రైమ్. ఊచలు లెక్కబెట్టడం గ్యారంటీ.అయితే డబ్బు సంపాదనే లక్ష్యంగా కొందరు కాసులకు కక్కుర్తిపడి ఇలాంటి పనులకు ఒడి గడుతున్నారు.. ఇలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నటువంటి ఘరానా మోసగాలను టాస్క్ ఫోర్స్ పోలీసులు నిఘా పెట్టి పట్టుకుంటున్నారు. తాజాగా ముగ్గురు సభ్యులు ముఠాను చింతకాని పోలీసులు అరెస్ట్ చేశారు.కోదుమూరు గ్రామంలో ఒక అడ్డా ఏర్పాటు చేసుకుని.. స్కానింగ్ పరీక్ష నిర్వహిస్తుండగా నిందితుల్ని అదుపులోకి తీసుకుని.. వారి వినియోగిస్తున్న స్కానింగ్ పరీక్షలు చేసే పరికరాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ రెహమాన్ తెలిపారు. ఎవరైనా ఇలాంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి హెచ్చరించారు..

# కొంపముంచిన ఛాయ్.. టీ త్రాగడానికి ట్రైన్ దిగి 20 ఏళ్లుగా వెట్టి చాకిరీ..!

అమరావతి : బతుకుదెరువు కోసం పొరుగు రాష్ట్రానికి వెళ్లిన ఓ వ్యక్తి 20 ఏళ్లుగా కూలీ, నాలీ లేకుండా వెట్టిచాకిరీ చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. గత రెండు రోజుల క్రితం తమిళనాడులో కార్మిక శాఖ అధికారులు పలు వ్యాపార రంగ సంస్థలపై దాడులు నిర్వహించారు. అలా చేసిన దాడుల్లో అప్పారావు అనే ఒక వ్యక్తిని చూసి షాక్ అయ్యారు. 20ఏళ్లుగా వెట్టిచాకిరీలో మగ్గుతున్నాడని గుర్తించారు కార్మిక శాఖ అధికారులు.పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన జాతాపు ఆదివాసి తెగకు చెందిన అప్పారావు అనే వ్యక్తి గత 20 ఏళ్ల క్రితం ఉపాధి కోసం తన గ్రామానికి చెందిన పలువురితో కలిసి రైలులో పాండిచ్చేరి బయలుదేరాడు. అలా రైలు తమిళనాడులోకి ప్రవేశించిన తర్వాత మార్గమధ్యలో ఒక స్టేషన్‌లో ఆగింది. అప్పారావు టీ తాగేందుకు ట్రైన్ నుండి క్రిందకు దిగాడు. టీ స్టాల్ వద్దకు వెళ్లి టీ త్రాగి తిరిగి స్టేషన్ కు వచ్చి చూసేసరికి ట్రైన్ కనిపించలేదు. అధికారులను అడగ్గా ట్రైన్ వెళ్లిపోయిందని సమాధానం వచ్చింది. అయితే అప్పారావు వద్ద డబ్బులు లేకపోవడంతో ఎటు వెళ్లాలో, ఏమి చేయాలో తెలియక అక్కడే ఉండిపోయాడు.రెండు రోజులు అటూ ఇటూ తిరిగి ఏం చేయాలో పాలుపోక తినటానికి తిండి కోసం తమిళనాడులోని ఓ వ్యక్తి వద్ద గొర్రెల కాపలాదారుడిగా పనిలో జాయిన్ అయ్యాడు. అలా జాయిన్ అయిన



అప్పారావుకు కూలీ డబ్బులు ఇవ్వకుండా బలవంతంగా తన వద్దనే ఉంచుకున్నాడు యజమాని. అప్పారావు బయటికి వెళితే తిరిగి రాడేమోనని ఉద్దేశ్యంతో ఆ ప్రదేశం నుండి బయటకు కూడా వెళ్లనీయకుండా జాగ్రత్తలు తీసుకున్నాడు. అలా దాదాపు 20 ఏళ్లు వెట్టిచాకిరీ చేస్తూ అక్కడే ఉండిపోయాడు అప్పారావు. అయితే ఇటీవల శివగంగ జిల్లా కదంబకళం ప్రాంతంలో తమిళనాడు కార్మిక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఆ దాడుల్లో అప్పారావు వారి కంటపడ్డాడు. అప్పుడు అధికారులు అప్పారావుతో మాట్లాడి వివరాలు సేకరించారు. తనది పార్వతీపురం మండలం జమ్మవలస అని అధికారులకు తెలియజేశాడు అప్పారావు. వెంటనే తమిళనాడు కార్మిక శాఖ అధికారులు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కు అప్పారావు ఫోటో పంపించి వివరాలు తెలియజేశారు. వెంటనే కలెక్టర్ శ్యాం ప్రసాద్ పోలీసులకు ఫోటో అందజేసి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించాలని ఆదేశించాడు.దీంతో వెంటనే రంగంలో దిగిన పోలీసులు జమ్మవలస గ్రామానికి వెళ్లి అప్పారావు ఫోటో చూయించి ఆరా తీయగా అలాంటి వారెవరు తమకు తెలియదని, ఎప్పుడు చూడలేదని గ్రామస్తులు తెలియజేశారు. దీంతో అప్పారావు ఆచూకీ కోసం పార్వతీపురం మన్యం జిల్లాలోనే మరికొన్ని గ్రామాల్లో వెదకడం ప్రారంభించారు. అప్పారావు ఆచూకి తెలిసిన వారు తమకు తెలియజేయాలని పత్రికా ప్రకటన కూడా విడుదల చేశారు అధికారులు. ప్రస్తుతం అప్పారావు మధురై లోనే ఓ వసతిగృహంలో ఉంచారు అధికారులు. అయితే అప్పారావు చెప్పినట్లే పార్వతీపురం మన్యం జిల్లా వాసేనా? లేక తన అడ్రస్ మర్చిపోయి తప్పుగా చెప్తున్నాడా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ఏది ఏమైనా ఇరవై ఏళ్ల పాటు వెట్టి చాకిరీ చేసి అంధకారం నుండి బయటకు వచ్చిన అప్పారావు ఇప్పటికైనా కుటుంబ సభ్యులను కలుస్తాడా? లేదా? అన్నది అందరిలో ఉత్కంఠతను పెంచుతుంది..

# గిర్ అభయారణ్యంలో పర్యటించిన ప్రధాని మోదీ! సింహాలను ఫొటోలు తీస్తూ..



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఉదయం గుజరాత్‌లోని గిర్ అభయారణ్యంలో పర్యటించారు. ఈ రోజు(మార్చ్ 3) ప్రపంచ వన్యప్రాణి దినోత్సం సందర్భంగా ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పర్యటన అనంతరం ప్రధాని జునాగఢలోని ససాన్‌లో జరిగే జాతీయ వన్యప్రాణి బోర్డు సమావేశంలో పాల్గొంటారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఉదయం గుజరాత్‌లోని గిర్ అభయారణ్యంలో పర్యటించారు. మార్చ్ 3 ప్రపంచ వన్యప్రాణి దినోత్సం సందర్భంగా ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పర్యటన అనంతరం ప్రధాని జునాగఢలోని ససాన్‌లో జరిగే జాతీయ వన్యప్రాణి బోర్డు సమావేశంలో పాల్గొంటారు.గిర్ అభయారణ్యంలో పర్యటిస్తున్న క్రమంలో ప్రధాని మోదీ స్వయ ంగా కెమెరాతో అక్కడున్న సింహాలను ఫొటోలు తీయడం విశేషం. ప్రధాని మోదీకి వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫీ అంటే ఇష్టం అనే విషయం తెలిసిందే. గత ంలో పలు సందర్భాల్లో కూడా మోదీ కెమెరాతో వన్యప్రాణుల ఫొటోలు క్లిక్‌మనిపించారు. గిర్ అభయారణ్యంలో పర్యటి స్తున్న క్రమంలో ప్రధాని మోదీ స్వయంగా కెమెరాతో అక్కడున్న సింహాలను ఫొటోలు తీయడం విశేషం. ప్రధాని మోదీకి వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫీ అంటే ఇష్టం అనే విషయం తెలిసిందే. గతంలో పలు సందర్భాల్లో కూడా మోదీ కెమెరాతో వన్యప్రాణుల ఫొటోలు క్లిక్‌మనిపించారు.ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా జునాగఢ్ జిల్లాలోని న్యూ పిపాలియా వద్ద 20.24 హెక్టార్లలో నేషనల్ రెఫరల్ సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ హెల్త్ ను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గుజరాత్‌లోని తొమ్మిది జిల్లాలోని 53 తాలుకాల్లో సుమారు 30 చదరపు కిలో మీటర్లలో సింహాల ఆవాసాలు ఉన్నాయి. దీన్ని ఆసియా సింహాల నేలగా కూడా పిలుస్తారు. ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా జునాగఢ్ జిల్లాలోని న్యూ పిపాలియా వద్ద 20.24 హెక్టార్లలో నేషనల్ రెఫరల్ సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ హెల్త్ ను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గుజరాత్‌లోని తొమ్మిది జిల్లాలోని 53 తాలుకాల్లో సుమారు 30 చదరపు కిలో మీటర్లలో సింహాల ఆవాసాలు ఉన్నాయి. దీన్ని ఆసియా సింహాల నేలగా కూడా పిలుస్తారు.ప్రధాని నరేంద్ర మోదీ గిర్ అభయారణ్య పర్యటన సందర్భంగా రాజ్యసభ ఎంపీ పరిమల్ నత్వానీ ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. భారతదేశ సింహం, గుజరాత్‌గర్వించదగ్గ కుమారుడు, ప్రధాని మోదీ ఆసియా సింహాల భూమిని సందర్శిస్తున్నారని రాసుకొచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ గిర్ అభయారణ్య పర్యటన సందర్భంగా రాజ్యసభ ఎంపీ పరిమల్ నత్వానీ ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. భారతదేశ సింహం, గుజరాత్‌గర్వించదగ్గ కుమారుడు, ప్రధాని మోదీ ఆసియా సింహాల భూమిని సందర్శిస్తున్నారని రాసుకొచ్చారు.వరల్డ్ వైల్డ్ లైఫ్ డే సందర్భంగా ప్రధాని మోదీ గిర్ సందర్శన వన్యప్రాణుల సంరక్షణను మరింత పెంపొందిచే అవకాశం ఉంది. వన్యప్రాణుల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా వన్యప్రాణుల ప్రేమికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వరల్డ్ వైల్డ్ లైఫ్ డే సందర్భంగా ప్రధాని మోదీ గిర్ సందర్శన వన్యప్రాణుల సంరక్షణను మరింత పెంపొందిచే అవకాశం ఉంది. వన్యప్రాణుల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా వన్యప్రాణుల ప్రేమికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కవ్వాల్ కిలకిలలు.. వలసొస్తున్న విదేశీ పక్షులు! ఆకట్టుకుంటున్న బర్డ్ ఫెస్టివల్



కవ్వాల్ టైగర్ రిజర్వ్, గోదావరి పరివాహక ప్రాంతంలో పక్షి వైవిధ్యం, సంరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు చేపట్టిన బర్డ్ ఫెస్టివల్ రెండో రోజుకు చేరింది. మంచిర్యాల జిల్లాలోని చెరువులు కుంటలు వలస పక్షులకు నెలవుగా మారుతున్నాయి. జీవవైవిధ్యంతో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ మానవాళికి మేలు చేస్తున్న పక్షుల అధ్యయనం కోసం మంచిర్యాల అటవిశాఖ జిల్లాలో బర్డ్ ఫెస్టివల్ చేపట్టింది. మార్చి 1, 2 తేదీల్లో రెండు రోజులుగా చేపట్టిన బర్డ్ పెస్టివల్ కు మంచి స్పందన లభిస్తోంది. వలస పక్షుల అధ్యయనం కోసం పక్షి ప్రేమికులు వందలాదిగా తరలి వస్తున్నారు. విద్యార్థులు సైతం ఉత్సాహంగా పక్షి పండుగలో పాల్గొని ఎంజాయ్ చేస్తున్నారు.తొలిరోజులో భాగంగా బర్డ్ వాక్ ఫెస్ట్, వర్క్ షాపులు ఆకట్టుకోగా.. విద్యార్థుల విజిట్ టూర్ తో గాంధారి వనం , బొక్కల గుట్ట ప్రాంతాలు సందడిగా మారాయి. పక్షులను వీక్షించడానికి తిప్పేశ్వర్, ఒడిశా, మహారాష్ట్ర నుంచి అటవీ అధికారులు ఇక్కడికి తరలి వచ్చారు. మందమర్రి మండలం బొక్కలగుట్టలోని గాంధారివనం, గాంధారి ఖిల్లాలో అటవీశాఖ, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్, నేచర్ కన్జర్వేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ ఫెస్టివల్లో మంచిర్యాలకు చెందిన కస్తూర్బా పాఠశాల, ములుగులోని అటవీ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రెండవ రోజులో భాగంగా లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామ శివారులో ఉన్న చెరువును సందర్శించారు అటవిశాఖ ఉన్నతాదికారులు, పక్షి శాస్త్రవేత్తలు. పక్షుల కిలకిలరావాలతో కనువిందు చేస్తూ కనిపిస్తున్న వెంకట్రావ్ పేట్ చెరువును తమ కెమెరాల్లో బందించారు పక్షి ప్రేమికులు. గతంలో ఎన్నడూ లేని విధంగా రకరకాల పక్షులు ఈ చెరువు వద్దకు వలస వస్తుండడంతో వాటి రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అటవీశాఖ అధికారులకు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ సువర్ణ ఆదేశాలు జారీ చేశారు.వలస పక్షులపై అధ్యయనం చేస్తున్న పక్షుల నిపుణులు బైనాక్యూలర్తో పక్షులను వీక్షిస్తూ వాటిని కెమెరాల్లో బందిస్తూ వాటి వివరాలు తెలుసుకున్నారు. పక్షులు జీవవైవిధ్యంతో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ మానవాళికి మేలు చేస్తున్నాయని.. పక్షుల ప్రాముఖ్యత ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని కోరారు పీసీసీఎఫ్ సువర్ణ. బర్డ్ ఫెస్టివల్ వర్క్ షాప్ల పక్షుల అధ్యయానికి మరెంతగానో దోహదపడుతాయని తెలిపారు. కవ్వాల్ అభయారణ్యం రక్షిత అడువులు, నదుల తీరాలు అరుదైన పక్షి జాతులకు ఆవాసంగా మారాయని॥ొ% గోదావరి, ప్రాణహిత, పెన్ గంగా తీరప్రాంతాల్లోకి విదేశీ వలస పక్షులు వేలాదిగా తరలి వస్తున్నాయని వాటిని కాపాడుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు మంచిర్యాల డిఎఫ్వో శివ్ ఆశీష్ సింగ్. ఇప్పటి వరకు కవ్వాల్ అభయారణ్యంలోకి 132 పైగా పక్షి జాతులు వలస వచ్చాయని.. రష్యా, మంగోలియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, వియత్నాం లాంటి సుదూర ప్రాంతాల నుంచి పక్షులు కవ్వాల్ అభయారణ్యం లోకి వలస వస్తున్నట్లు గుర్తించామన్నారు. లక్షేట్టిపేట మండల వెంకట్రావ్ పేట్ చెరువు వలస పక్షుల తో దేశ పటం లో ప్రత్యేక చోటు సంపాదించుకోనుందని డీఎఫ్వో తెలిపారు.కవ్వాల్ అభయారణ్యాలు జీవవైవిధ్యానికి ఆలవాలంగా మారడంతో కాగజ్ నగర్ నుండి మొదలు లక్షెట్టిపేట వరకు 132 కి పైగా విదేశీ పక్షులు క్యూ కట్టాయని.. అందులో ఫారెస్ట్ వాగెయిల్, బ్లాక్ బజా, లగర్ ఫాల్కన్, డస్కీ ఈగల్ ఔల్, స్పాట్ బెల్లీడ్ ఈగల్ ఔల్, స్మాల్ ప్రాటిన్కోల్, రెడ్ క్రస్టెడ్ పోచార్డ్, కామన్ కింగ్ ఫిషర్, బ్లాక్ షోల్డర్డ్ కైట్, లీసర్ ఫ్లాంబాకక్ ఉడ్పికర్, ఓరియంటల్ హనీ బజర్డ్, ఇండియన్ కార్మోరన్ట్, స్పాటెడ్ ఔల్ట్, కామన్ హూప్, బ్రౌన్వుడ్ ష్రైక్, ఆశిక్రాన్డ్ స్పారో లార్క్, ఎల్లో ఫ్రూటెడ్ గ్రీన్ పిజియన్, కామన్ హాక్ కుకూ, శిక్రా, చాంగెబ్ హాక్ ఈగల్, పైడ్ కింగ్ ఫిషర్, వైట్ ఐ బజర్డ్, సినిరియస్ టిట్, వైట్ త్రోటెడ్ కింగ్ ఫిషర్, అలెగ్జాండ్రిన్ ప్యారకిట్, ఓరియంటల్ డార్టర్, బ్లాక్ హెడెడ్ హైబిస్, రివర్ టర్న్ లాంటి మేలైన పక్షి జాతులు ఉన్నాయని అటవిశాఖ అధికారులు తెలిపారు. రాబోయే కాలంలో కవ్వాల్ పక్షుల ఖిల్లాగా మారనుందని ధీమా వ్యక్తం చేశారు అటవిశాఖ అదికారులు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# Telangana Tunnel Collapse: 10 Days In, Rescue Teams Expand Search for 8 Trapped

Rescue operations at the collapsed tunnel in Telangana have entered the 10th day, with no contact yet established with the eight trapped individuals. Teams continue to work around the clock, expanding their search to other locations in a desperate attempt to locate and save them. The missing include engineers and laborers who were inside the under-construction tunnel when it caved in.Chief Minister A. Revanth Reddy has suggested deploying robotic technology to assist in the operation while ensuring the safety of the rescue personnel involved. He reaffirmed the government's commitment to supporting the families affected by the tragedy, assuring them that every possible effort is being made to bring their loved ones back safely.The Chief Minister also took the opportunity to criticize BRS president and former Chief Minister K. Chandrasekhar Rao, as well as Union Minister G. Kishan Reddy, accusing them of neglecting irrigation projects like the Srisailam Left Bank Canal (SLBC) during their tenures. He claimed that Rao, who served as CM for a decade, failed to prioritize crucial infrastructure developments, which could have prevented such disasters.Despite continuous rescue efforts, the situation remains grim. State Excise Minister Jupally Krishna Rao had earlier stated that the chances of survival for four individuals who were located under the debris were extremely low. "I had said the chances are very, very remote. I don't want to comment further, but we are still waiting, holding onto the one percent chance of survival," he said.As rescue teams work tirelessly, additional resources and technology are being considered to speed up the process. With each passing hour, the urgency increases, and the families of the trapped workers remain in distress, hoping for a breakthrough in the rescue mission.

## PM Modi Goes On Safari In Gir Lauds Tribals For Preserving Habitat Of Asiatic Lions

Prime Minister Narendra Modi went on a lion safari at Gir Wildlife Sanctuary in Gujarat's Junagadh district on Monday morning, on the occasion of the World Wildlife Day.In a post on X, Modi said the population of Asiatic lions has seen a steady rise due to collective efforts, and commended the contribution of tribals and women living in surrounding areas in preserving the Asiatic lions' habitat."This morning, on #WorldWildlifeDay, I went on a Safari in Gir, which, as we all know, is home to the majestic Asiatic Lion. Coming to Gir also brings back many memories of the work we collectively did when I was serving as Gujarat CM," he said."In the last many years, collective efforts have ensured that the population of Asiatic Lions is rising steadily. Equally commendable is the role of tribal communities and women from surrounding areas in preserving the habitat of the Asiatic Lion," Modi added.The prime minister also posted pictures of lions that he came across during the safari.Union Minister of Environment, Forest and Climate Change Bhupender Yadav, other ministers and senior forest department officials accompanied Modi during the safari.The PM later went to chair the seventh meeting of the National Board for Wildlife at Sasan Gir, the headquarters of the Gir Wildlife Sanctuary.The central government has approved more than Rs 2,900 crore for Project Lion, meant for the conservation of Asiatic lions for which Gujarat is the only abode, stated a government release.Currently, the Asiatic lions inhabit nearly 30,000 square kilometres across 53 talukas in 9 districts of Gujarat,



it said.Additionally, as part of a national project, a National Referral Centre for Wildlife is being established on over 20.24 hectares of land at New Pipalya in Junagadh district, it said.A high-tech monitoring centre for wildlife tracking and a state-of-the-art hospital have also been set up in Sasan to strengthen conservation efforts, the release said.Earlier, Modi had a night halt at Sinh Sadan, a forest guest house managed by the state forest department, in Sasan after his arrival from Somnath where he offered prayers at the Lord Shiv temple, the first among 12 jyotirlingas, on Sunday evening.On Sunday, Modi also visited Vantara, an animal rescue, conservation and rehabilitation centre located at the Reliance Jamnagar refinery complex.It is a rescue centre dedicated to the welfare of captive elephants and wildlife, providing sanctuary, rehabilitation and medical care to animals rescued from abuse and exploitation.

## Mumbai's Sion Bridge Delayed Again

For the past seven months, a key road in Central Mumbai has remained closed due to the partial demolition of the British-era Sion Road Over Bridge (ROB). The bridge is set to be rebuilt, but the work has been delayed due to multiple factors.According to Central Railway (CR), four main reasons have contributed to the delay: the presence of five trees, a toilet block, power cables, and a building reportedly leased by the Brihanmumbai Municipal Corporation (BMC). CR officials have stated that if the BMC clears and hands over the building, it will help speed up the demolition and reconstruction process.The five trees, located near the barricaded portion of the ROB, stand along the pathway leading to Sion railway station. Meanwhile, the reconstruction has also been slowed down by a toilet block on the west side of the station. The block remains operational but is surrounded by barricades.A member of the NGO that has managed the toilet block for 15 years argued that their facility was unfairly blamed for the delay. He stated that the railway's demolition work had been progressing very slowly and that they had already requested a relocation site.CR officials have said that discussions with the BMC regarding the relocation of the toilet block are underway. They expect to dismantle the structure in the next two to three days. The official added that the presence of the toilet block had made it difficult to move in heavy machinery and equipment for the construction work. The five trees are also expected to be removed soon.Another issue is a plot of land adjacent to the ROB, allegedly leased by the BMC, where some families reside. This land needs to be cleared before an alternative 3.5-metre-wide pedestrian Foot Over Bridge (FOB) can be built. The new FOB is necessary to facilitate the demolition of the remaining portion of the ROB, which is currently used by many pedestrians. Additionally, piling work is ongoing at a public underpass below the bridge ramp.

## 'Not Body-Shaming': Congress Leader Backtracks On Rohit Sharma Remark, Deletes Post

Congress spokesperson Dr. Shama Mohamed deleted her controversial post on X (formerly Twitter) after facing backlash for calling Indian cricket captain Rohit Sharma "overweight" and "unimpressive. "Following criticism from the BJP, Shama defended her remarks, stating they were made in a "generic manner" and not intended as body-shaming. "I always believed a sportsperson should be fit. I felt he was a bit overweight, so I just tweeted about that. I have the right to express my opinion in a democracy," .Her comments came after Sharma scored 15 runs off 17 balls during India's ICC Champions Trophy match against New Zealand. Despite India's 44-run victory, Shama criticized the team captain's fitness, calling him "fat" and the "most unimpressive captain India has ever had." In another post, she questioned, "What is so world-class about him compared to his predecessors? He is a mediocre captain and player who got lucky to lead India."The BJP quickly hit back, with spokesperson Shehzad Poonawalla mocking Congress's electoral record: "Those who have lost 90 elections under




Rahul Gandhi's captaincy are calling Rohit Sharma unimpressive!" He added, "Six ducks in Delhi and 90 election losses are impressive, but winning the T20 World Cup isn't?"BJP leader Radhika Khera also slammed Congress, accusing the party of disrespecting athletes. "The same Congress that humiliated athletes for decades now dares to mock a cricketing legend? Rohit Sharma is a World Cup-winning captain, while your leader, RahulGandhi, can't even captain his own party without crashing it into the ground!"With political tempers flaring, the controversy over Shama Mohamed's remarks continues to spark heated debate online

## 30 Yrs Prudhvi Looking At TDP And JSP?



Senior actor Prudhvi Raj, who is more popular as 30 years Prudhvi Raj is becoming increasingly reactive in politics, then in films. After a failed political journey with YSR Congress between 2019 to 2023, he joined in Janasena just before the 2024 election and started to target the Jagan party.After the election result and the subsequence sweeping of the NDA alliance in Andhra Pradesh, he became increasingly active. Today he has become one of the vocal members on behalf of the NDA alliance in Andhra Pradesh.This was again observed at the recent film event of Laila, which resulted in the controversy after Prudhvi indirectly trolled and mocked YCP on stage. This invited a lot of criticism from YSR Congress, social media supporters, but that did not affect Prudhvi too much. After a brief recovery, he again started to target YCP.Now, there are unverified media reports that the veteran actor has a big plan at hand and he is looking for a political career with TDP or JSP in Andhra Pradesh. This is more in tune with the fact that he does not have too many film commitments at hand and political cover is the only way forward for him now.There are media reports that he is likely to depend entirely on political coverage in the days to follow as he wishes to be active either in TDP or JSP. If he can find a revenue stream with either of these parties, then things could get bright for him.However, this is just a media speculation that is in circulation now, and there is nothing official about it. It has to be seen. If either of these two parties will actually take the occasion to Harbour and safeguard him.

# Vijaya Sai Reddy's Unexpected Return to Public Spotlight Amid Vice President's Visit



.....In a surprising move, Vijaya Sai Reddy, who had recently stepped back from the political limelight by announcing a premature departure from his political career and resigning from the YSR Congress, made a notable reappearance in the public eye. His unexpected presence was observed in Hyderabad, where he played a role in welcoming Vice President Jagdeep Dhankhar, currently visiting Telangana. The event marked Reddy's return to the public sphere after a brief hiatus, raising eyebrows among political circles.Accompanying the Vice President, Jagdeep Dhankhar, and the Governor of Telangana, Jishnu Dev Varma, on their visit to IIT Hyderabad in Medak District was Reddy, as he shared on social media. His participation in such a high-profile event, despite having relinquished his Rajya Sabha membership and the accompanying protocol privileges, has sparked a wave of speculation and inquiry among political analysts. Questions are being raised about how Reddy, now without any official political position, was allowed to partake in the ceremonial greeting of the Vice President.This incident has ignited discussions and brought Reddy back into the political spotlight. His presence alongside Telugu Desam Rajya Sabha MP Sana Satish during the Vice President's reception has particularly fueled curiosity, given Reddy's recent exit from the YSR Congress and his relinquished parliamentary seat. The scenario raises intriguing questions regarding the circumstances allowing Reddy to engage in such a protocol-heavy event, despite his current absence of formal political status.The participation of Vijaya Sai Reddy in the welcoming of Vice President Jagdeep Dhankhar has certainly stirred the political pot. It brings to the fore the complexities and often unpredictable nature of political interactions and alliances. The details shared by Reddy himself on social media, highlighting his involvement in the Vice President's visit, only add layers to the unfolding narrative. As political observers continue to delve into the implications of Reddy's sudden re-emergence in such a significant capacity, the event underscores the dynamic and ever-evolving landscape of Indian politics.

# Was It a Medical Emergency or Political Drama?

In a recent turn of events that has stirred up conversation within Andhra Pradesh's political circles, artist Posani Krishna Murali found himself at the center of controversy. After experiencing chest pain, he was rushed to Kadapa RIMS Hospital for immediate medical attention. The incident quickly gained traction, especially among YCP social media activists, who argued that Posani was in dire need of treatment due to his severe condition. However, this portrayal was challenged by the Andhra Pradesh Police, marking a significant twist in the narrative.Railway Kodur rural CI, Venkateswarulu, provided a critical update on the situation, clarifying that Posani's medical scare was unfounded. According to CI Venkateswarulu, extensive medical tests were conducted on Posani, all of which came back normal. "Posani played a drama today by complaining of chest pain and discomfort," he remarked, debunking the claims of Posani's ill health. This statement highlights a discrepancy between the concerns raised by YCP supporters and the police's findings, suggesting that the artist's health scare could have been a strategic move rather than a genuine medical emergency.Posani Krishna Murali, who is currently facing multiple legal challenges that could potentially lead to a lengthy prison sentence, has once again caught the public eye, albeit under controversial circumstances. His complaint of chest discomfort and subsequent hospitalization have been labeled as a maneuver to draw attention amidst his ongoing judicial remand. The Andhra Pradesh Police's swift dismissal of Posani's health concerns as merely a 'political optic' adds another layer to the unfolding drama, raising questions about the motives behind this incident.This episode has not only captivated the attention of political commentators and the general public in Andhra Pradesh but has also sparked a debate on the use of health claims for political leverage. With the police's assurance that Posani's medical tests yielded normal results, the focus now shifts to the implications of this event on Posani Krishna Murali's legal and political narrative. As this story continues to develop, it remains to be seen how it will affect the artist's standing in both the court of law and public opinion.

# Xi Jinping Convenes Meeting to Tackle Wealth Inequality and Economic Stagnation



In an effort to combat economic stagnation and the growing disparity between the wealthy and the underprivileged, President Xi Jinping of China convened a notable meeting on February 17th. This assembly brought together leading figures from the corporate world, such as Alibaba's Jack Ma, underlining the urgency to rejuvenate the nation's economic landscape. Xi stressed the importance of restoring faith in the business sector and propelling economic advancement to address these issues head-on.Amidst a backdrop of economic challenges, China is grappling with a significant wealth divide that has seen the country's richest individuals amass an even greater proportion of wealth. According to findings by the Hurun Research Institute, the wealth held by China's wealthiest 130,000 people soared to 58% in 2024, marking an increase from 56% the year before. This surge underscores the necessity for the government to take firmer actions to mitigate the widening financial inequality.The nation's economy is under duress, marked by a downturn in consumer expenditure and a faltering real estate sector. These factors have exerted additional strain on the middle and lower-middle-income groups, contributing to a modest economic growth rate of 3.5% in the previous year. The gap between earnings and expenditure is further restricting consumer spending, exacerbating the economic challenges faced by these groups. Adding to the concern is the alarming state of wealth distribution revealed by data from China Merchants Bank, which shows that a mere 2.3% of bank accounts are in possession of 81% of total wealth. This stark inequality is further highlighted by China's Gini coefficient, a measure of income disparity, which stood at 0.427 in 2022. A Gini coefficient of 0 represents perfect equality, whereas a score of 1 signifies extreme inequality, illustrating the severe imbalance in wealth distribution within the country.In conclusion, the increasing concentration of wealth among China's elite and the resultant economic strain on lower income brackets underscore the urgent need for interventions to bridge the wealth gap. President Xi Jinping's engagement with corporate leaders signifies a critical step towards addressing these challenges and revitalizing China's economy.

# 17 Cases, 3 PT Warrants On Posani, The Batting Continues



Posani Krishna Murali, who was once a busy actor in Tollywood and was briefly active in Andhra Pradesh politics on behalf of YSR. Congress is now facing the legal consequences for his earlier remarks against Chandrababu and Pawan Kalyan. He is currently in judicial remand after being found guilty for abusive statements against the mentioned politicians.The latest update regarding this case is that Posani finds himself in the middle of legal meltdown as he has as many as 17 police cases filed against him at as many district Police stations.All 17 of these cases are being actively pursued by the police department, and Posani could be coming under the radar more in the near future. It is reported that all 17 police stations are preparing PT warrants against Posani and are preparing to investigate him on this case now.Of the 17 police cases that are filed against him, it is now being established that three police wings have already prepared the PT warrant against Paani and they are ready to take him into custody.The fact that so many police cases and as many PT warrants have been filed against the veteran actor and politician suggest that the Andhra Pradesh Police department is extremely serious with his case. On that note, it could be a fair few months before Posani gets to see daylight as he looks set to be locked in by the police authorities for the near future.

# Venkaiah Naidu's Shocking Comments Target This Movie!



Cinema is often a mirror, reflecting the stories society chooses to celebrate but sometimes, that reflection sparks uncomfortable questions. Former Vice President Venkaiah Naidu became the voice of that discomfort recently, with comments that have set off heated debates across film circles. Calling the glorification of smugglers as heroes unfortunate, his words have triggered speculation about whether they were indirectly aimed at none other than Allu Arjun's Pushpa franchise.Speaking at a memorial event in Hyderabad to honor legendary actress and producer Krishnaveni, Naidu highlighted her invaluable contributions to Indian cinema. However, it was his sharp remarks on the danger of celebrating illegal activities on screen that caught everyone's attention. With Pushpa's plot revolving around red sandalwood smuggling, and Allu Arjun's portrayal of a smuggler turned icon, many believe Naidu's words were a thinly veiled critique aimed squarely at the blockbuster.The Pushpa 2 box office run touched Rs 1800 crore. While fans hail Allu Arjun's performance, the portrayal of crime figures as folk heroes has increasingly drawn criticism from certain sections of society. Naidu's comments have now reignited that debate, putting both the film and its creators back under the scanner.As Indian cinema continues to blur the line between reality and entertainment, this controversy could set a new tone for future films. Will filmmakers rethink the way they portray morally grey protagonists or will this clash between art and responsibility become just another chapter in the never-ending love story between cinema and controversy?










# రఫ్ఫాడించిన వరుణ్ చక్రవర్తి.. న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం!



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విజయం సాధించి గ్రూప్-ఏ టాపర్‌గా సగర్వంగా సెమీఫైనల్‌కు చేరింది. న్యూజిలాండ్‌తో ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా చెలరేగిన టీమిండియా 44 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో మంగళవారం జరిగే సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో టీమిండియా తలపడనుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 249 పరుగులు చేసింది. శ్రేయస్ అయ్యర్(98 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 79) హాఫ్ సెంచరీతో రాణించగా.. అక్షర్ పటేల్(61 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 42), హార్దిక్ పాండ్యా(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 45) కీలక ఇన్నింగ్స్ ఆడారు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ(5/42) ఐదు వికెట్లు తీయగా.. కైల్ జెమీసన్, విల్ రూర్కీ, మిచెల్ సాంట్నర్, రచిన్ రవీంద్ర తలో వికెట్ తీసారు.అనంతరం న్యూజిలాండ్ ఓవర్లలో 45.3 ఓవర్లలో 205 పరుగులకు ఆలౌటై ఓటమిపాలైంది. కేన్ విలియమ్సన్(120 బంతుల్లో 7 ఫోర్లతో 81) మినహా మరే బ్యాటర్ రాణించలేదు. వరుణ్ చక్రవర్తి(5/42) ఐదు వికెట్లతో న్యూజిలాండ్ పతనాన్ని శాసించగా.. కుల్దీప్ యాదవ్(2/56) రెండు వికెట్లు పడగొట్టాడు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా తలో వికెట్ తీసారు.

**అక్షర్ పటేల్ స్టన్నింగ్ క్యాచ్..**

లక్ష్యచేధనలో న్యూజిలాండ్‌కు శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే రచిన్ రవీంద్ర(6)ను అక్షర్ పటేల్ స్టన్నింగ్ క్యాచ్‌తో హార్దిక్ పాండ్యా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన కేన్ మామతో కలిసి విల్ యంగ్ ఆచితూచి ఆడాడు. దాంతో పవర్ ప్లేలో కివీస్ వికెట్ నష్టానికి 44 పరుగులు చేసింది. పవర్ ప్లే ముగిసిన వెంటనే రోహిత్ శర్మ స్పిన్నర్లను బరిలోకి దించి న్యూజిలాండ్‌ను దెబ్బతీసాడు. విల్ యంగ్(22)ను వరుణ్ చక్రవర్తి క్లీన్ బౌల్డ్ చేయగా.. ఆ మరుసటి బంతికే డారిల్ మిచెల్ ఇచ్చిన క్యాచ్‌ను కేఎల్ రాహుల్ వదిలేసాడు. దాంతో కేన్ విలియమ్సన్‌తో కలిసి అతను మూడో వికెట్‌కు 44 పరుగులు జోడించాడు.

**తిప్పేసిన వరుణ్ చక్రవర్తి**

డారిల్ మిచెల్(17)ను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయగా.. టామ్ లాథమ్(14)ను జడేజా పెవిలియన్ చేర్చాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు కేన్ విలియమ్సన్ పరుగులు రాబట్టాడు. 77 బంతుల్లో అతను హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. గ్లేన్ ఫిలిప్స్, మైకేల్ బ్రేస్‌వెల్‌లను వరుస ఓవర్లలో ఎల్బీగా వరుణ్ చక్రవర్తి ఔట్ చేశాడు. మైకేల్ బ్రేస్‌వెల్ రివ్యూ తీసుకోకుండా మూల్యం చెల్లించుకున్నాడు. రిప్లేలో బంతి వికెట్లను మిస్సైనట్లు తేలింది.సెంచరీ దిశగా సాగిన కేన్ మామను అక్షర్ పటేల్ కీపర్ క్యాచ్‌గా ఔట్ చేసి భారత విజయాన్ని ఖాయం చేశాడు. మిచెల్ సాంట్నర్ పోరాడినా.. అతన్ని క్లీన్ బౌల్డ్ చేసిన వరుణ్ చక్రవర్తి.. అదే ఓవర్‌లో మ్యాట్ హెన్రీ క్యాచ్ ఔట్ చేసి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. వన్డేల్లో వరుణ్ చక్రవర్తికి ఇదే తొలి ఐదు వికెట్ల ఘనత. ఆఖరి వికెట్‌గా విల్ ఓరూర్కీని కుల్దీప్ యాదవ్ ఔట్ చేసి భారత విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

# ధోనీ కాదు.. పాంటింగ్ కాదు.. ఐసీసీ టోర్నమెంట్లలో అత్యుత్తమ కెప్టెన్ ఎవరు?

ఛాంపియన్స్ ట్రోఫీలో ఆదివారం జరిగిన చివరి లీగ్ మ్యాచ్ లో టీమిండియా తన విజయ యాత్రను కొనసాగించి న్యూజిలాండ్ ను 44 పరుగుల తేడా ఓడించింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా 249 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా న్యూజిలాండ్ జట్టు కేవలం 205 పరుగులకే ఆలౌట్ అయింది. గత కొన్నేళ్లుగా ఐసీసీ టోర్నమెంట్లలో టీమిండియా అద్భుతంగా రాణిస్తోంది. దీని వెనుక కెప్టెన్ రోహిత్ శర్మ హస్తం కూడా ఉంది. రోహిత్ కెప్టెన్సీలో టీమిండియా అద్భుతంగా రాణిస్తోంది.దుబాయ్: ఛాంపియన్స్ ట్రోఫీలో ఆదివారం జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా తన విజయ యాత్రను కొనసాగించి న్యూజిలాండ్‌ను 44 పరుగుల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన టీం ఇండియా 249 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా న్యూజిలాండ్ జట్టు కేవలం 205 పరుగులకే ఆలౌట్ అయింది. గత కొన్ని సంవత్సరాలుగా ఐసీసీ టోర్నమెంట్లలో టీం ఇండియా అద్భుతంగా రాణిస్తోంది. దీని వెనుక కెప్టెన్ రోహిత్ శర్మ హస్తం కూడా ఉంది. రోహిత్ కెప్టెన్సీలో టీం ఇండియా అద్భుతంగా రాణిస్తోంది.ఐసీసీ టోర్నమెంట్లలో కెప్టెన్ గా రోహిత్ శర్మ అద్భుతమైన రికార్డును సృష్టించాడు. అది 50 ఓవర్ల వన్డే ప్రపంచ కప్ అయినా, టీ20 ప్రపంచకప్ అయినా, ఛాంపియన్స్ ట్రోఫీ అయినా రోహిత్ కెప్టెన్సీలో టీమిండియాను ఓడించడం చాలా కష్టమని నిరూపించాడు. 2023 ప్రపంచకప్ ఫైనల్ లో టీమిండియా ఓడిపోయింది.. అయితే ఆ జట్టు 2024 ప్రపంచ కప్ ను గెలుచుకుంది. ఇది కాకుండా రోహిత్ కెప్టెన్సీలో టీమిండియా ఐసీసీ టోర్నమెంట్లలో నాకౌట్ స్టేజ్ కు కూడా చేరుకుంది.రోహిత్ శర్మ రికార్డును పరిశీలిస్తే.. ఐసీసీ టోర్నమెంట్లలో కెప్టెన్ గా 92.8 శాతం మ్యాచ్ లను గెలిచాడు. రోహిత్ తర్వాత రెండో స్థానంలో రికీ పాంటింగ్ ఉన్నాడు. రికీ పాంటింగ్ తన కెప్టెన్సీలో ఆస్ట్రేలియా 88.3 శాతం మ్యాచ్ లను గెలిపించాడు. అయితే క్లైవ్ లాయిడ్ వెస్టిండీస్ 88.2 శాతం మ్యాచ్ లను గెలిపించాడు. ఇది కాకుండా మహేంద్ర సింగ్ ధోనీ కెప్టెన్సీలో టీమిండియా 83.3 శాతం మ్యాచ్ లలో విజయం సాధించింది.మ్యాచ్ గురించి చెప్పాలంటే.. న్యూజిలాండ్ జట్టు భారత్ పై 250 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో విఫలమైంది. టీమిండియా విజయం కోసం వరుణ్ చక్రవర్తి 42 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు వికెట్లు పడగొట్టాడు. అంతకు ముందు శ్రేయస్ అయ్యర్ 79 పరుగులతో రాణించడంతో టీమిండియా 249 పరుగులు చేసింది. ఇప్పుడు టీమిండియా మార్చి 4న జరిగే సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో తలపడనుంది.

# వి.వి. వినాయక్ ఆరోగ్యంపై తప్పుడు వార్తలు.. టీమ్ క్లారిటీ!



టాలీవుడ్ మాస్ కమర్షియల్ డైరెక్టర్ వీవీ వినాయక్ కు ఎలాంటి క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. జెట్ స్పీడ్ లో మాస్ సినిమాలతో ఒకప్పుడు సెన్సేషన్ క్రియేట్ చేశారు. 'ఆది'తో మొదలై 'దిల్', 'ఠాగూర్', 'లక్ష్మీ', 'అదుర్స్', 'నాయక్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. మెగాస్టార్ రీ ఎంట్రీ మూవీ ఖైదీ నెంబర్ 150 కూడా ఆయన దర్శకత్వంలో వచ్చిన విషయం తెలిసిందే.అయితే గత కొన్నేళ్లుగా వినాయక్ పెద్దగా సినిమాలు చేయలేదు. ఇటీవల ఆయన ఆరోగ్య పరిస్థితి సీరియస్‌గా ఉందని, హైదరాబాదులో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారనే రూమర్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వార్తలు ఆయన అభిమానులను ఆందోళనకు గురి చేశాయి. గత కొన్ని రోజులుగా వినాయక్ అనారోగ్యంతో బాధపడుతున్నారని, చికిత్స జరగడంతో సినిమా ఇండస్ట్రీ నుంచి విరామం తీసుకున్నారని పుకార్లు షికార్లు చేశాయి.అయితే, ఈ వార్తలపై వీవీ వినాయక్ టీమ్ స్పందించి క్లారిటీ ఇచ్చింది. వీవీ వినాయక్ ఆరోగ్యంగానే ఉన్నారని ఆయన టీమ్ స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని, అసత్య ప్రచారాలను నమ్మవద్దని టీమ్ ఓ అధికారిక ప్రకటన ద్వారా వెల్లడించింది. ఆయన ఆరోగ్యంగా ఉన్నారని, ఇలాంటి తప్పుడు ప్రచారాలను నిరాధారంగా నమ్మకూడదని కోరింది.ఇకపై ఇలాంటి తప్పుడు వార్తలను ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కూడా వార్నింగ్ ఇచ్చింది. వినాయక్ చివరిగా హిందీలో ఛత్రపతి రీమేక్‌ని తెరకెక్కించారు. అయితే ఈ సినిమా భారీ డిజాస్టర్‌గా నిలిచింది. ఈ సినిమా తర్వాత వినాయక్ పెద్దగా ప్రాజెక్టులను ప్రకటించలేదు. బాలకృష్ణతో ఓ సినిమా ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వచ్చినా, ఆ విషయంలో ఎలాంటి క్లారిటీ రాలేదు.ఆయన కెరీర్‌లో హిట్స్, ఫ్లాప్స్ చాలా చూశారు. 2014 తర్వాత వరుస డిజాస్టర్స్ ఎదుర్కొన్నారు. కానీ వ్యక్తిగతంగా మాత్రం బాగా హెల్ప్ చేసే దర్శకుడిగా గుర్తింపు పొందారు. ముఖ్యంగా తన సినిమాల వల్ల నష్టపోయిన డిస్ట్రిబ్యూటర్స్‌కు సాయం చేసిన సందర్భాలు ఉన్నాయి. అఖిల్ డెబ్యూ మూవీ అఖిల్ నిర్మాతలకు, డిస్ట్రిబ్యూటర్లకు నష్టపరిహారం అందించేందుకు ముందుకు వచ్చారు.దర్శకుడిగా భారీ విజయాలు అందుకున్నప్పటికీ, నటుడిగా మాత్రం వినాయక్‌కు ఆ సక్సెస్ రాలేదు. గతంలో 'దిల్' రాజు ప్రొడక్షన్‌లో శీనయ్య అనే సినిమా హీరోగా స్టార్ట్ చేశాడు. అయితే కొన్ని రోజులు షూటింగ్ జరిపిన తర్వాత ఆ ప్రాజెక్టు నిలిచిపోయింది. ఆ తర్వాత ఓటీటీ మూవీస్‌లో నటిస్తారని టాక్ వచ్చింది. కానీ ఇప్పటివరకు అఫీషియల్‌గా ఎలాంటి ప్రాజెక్ట్ తీసుకోలేదు. మొత్తంగా వినాయక్ మళ్లీ హిట్ డైరెక్టర్‌గా రీ ఎంట్రీ ఇస్తారా లేదా అనేది చూడాలి.

# శేష్ ఇంత లేట్ చేస్తే ఎలా?



ఎవరైనా సరే తాము చేసిన సినిమాలకు వచ్చే రిజల్ట్ ను బట్టే నెక్ట్స్ స్టెప్ వేస్తారు. సినిమా మంచి హిట్ అయితే, దాన్ని కాపాడుకోవడానికి అంతకంటే మంచి కథ కోసం కొంచెం ఆలస్యమైనా వెయిట్ చేస్తారు. అదే సినిమా ఫ్లాప్ అయితే మరోసారి అలాంటి ఫ్లాప్ రాకూడదనే ఆలోచనతో మరింత జాగ్రత్త పడతారు. అడివి శేష్ ఇప్పుడు ఆ కోవలోకే వస్తాడు.కంటెంట్ బేస్డ్ సినిమాలు చేస్తాడనే పేరు తెచ్చుకున్న అడివి శేష్ నుంచి హిట్2 తర్వాత మరో సినిమా వచ్చింది లేదు. అంటే శేష్ నుంచి సినిమా వచ్చి రెండేళ్లు దాటి పోయింది. మంచి కంటెంట్ ఉన్న సినిమాలే చేయాలనే రూల్ పెట్టుకుని దానికనుగుణంగానే శేష్ అడుగులేయడంతో తన సినిమాల విషయంలో లేటవుతూ వస్తుంది.ఎన్నో జాగ్రత్తలు తీసుకుని ఎంతగానో ఆలోచించిన శేష్ ఒకేసారి రెండు సినిమాలను సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. ప్రస్తుతం డెకాయిట్, జీ2 సినిమాలను సమాంతరంగా పూర్తి చేస్తున్న అడివి శేష్ ఆ సినిమాలను ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాడనే విషయంలో మాత్రం క్లారిటీ లేదు. ఆ రెండు సినిమాలూ ఇంకా షూటింగ్ ను పూర్తి చేసుకోలేదు.డెకాయిట్ షూటింగ్ హీరోయిన్ మారడం వల్ల లేటవుతుంది. ముందు శృతి హాసన్ ను హీరోయిన్ గా అనుకున్నారు. కానీ మధ్యలో శృతి తప్పుకోవడంతో మృణాల్ జాయినైంది. క్యాస్టింగ్ ప్రాబ్లమ్ తో డెకాయిట్ లేటవుతుందని టాక్ వినిపిస్తుంది. అందుకే డెకాయిట్ ఇంకా రిలీజ్ డేట్ ను ఫిక్స్ చేసుకోలేదు.దీంతో పాటూ భారీ అంచనాలతో తెరకెక్కుతున్న గూఢచారి2 షూటింగ్ కూడా నత్తనడకనే సాగుతుంది. తెలుగు, హిందీ భాషల్లో ఒకేసారి సమాంతరంగా తెరకెక్కుతుండటం వల్లే షూటింగ్ లేటవుతుందంటున్నారు. ఈ రెండు సినిమాలు 2025లోనే రిలీజవుతాయంటున్నారు ఎప్పుడనేది మాత్రం తెలియడం లేదు. సమ్మర్ వరకు ఏ స్లాట్ ఖాళీగా లేదు. పోనీ, దసరా దీపావళిలో ఏదొక సీజన్ ను చూసుకుందామనుకుంటే పాన్ ఇండియా సినిమాలు ఆల్రెడీ కర్చీఫ్ వేసేశాయి. ఇలాంటి పరిస్థితుల్లో శేష్ ముందుగా ఏదొక డేట్ ను ఫిక్స్ చేసుకోవడం ఎంతో అవసరం.అయినా శేష్ అంత టాలెంట్ పెట్టుకుని సినిమా సినిమాకీ రెండేళ్ల గ్యాప్ తీసుకోవడం మాత్రం కరెక్ట్ కాదు. దీని వల్ల తన క్రేజ్ ను కాపాడుకోవాలనుకోవడం బానే ఉంది కానీ రెండేళ్ల వరకు శేష్ లాంటి హీరో స్క్రీన్ పై కనిపించకపోతే అందరూ తనను మర్చిపోయే ఛాన్స్ కూడా ఉంది. కాబట్టి ఇకనైనా శేష్ తన తర్వాతి సినిమాల విషయంలో ఆలస్యం చేయకుండా ఉంటే బెటర్.

# వాళ్లకు కౌంటర్ ఎటాక్ లా సందీప్ ప్లాన్ చేస్తున్నాడా?

నవతరం దర్శకుల్లో సందీప్ రెడ్డి వంగా ఓ స్పెషలిస్ట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. చేసిన మూడు సినిమాలు పాన్ ఇండియాలో ఎలాంటి విజయాలు నమోదు చేసాయో తెలిసిందే. ఓ కథని..అందులో పాత్రల్ని ఎంత బలంగా చెప్పొచ్చో తానే ప్రూవ్ చేసాడు. సందీప్ రెడ్డిలో ఈ ట్యాలెంట్ నచ్చే అతడి వద్ద సినిమా మేకింగ్ నేర్చుకోవాలని రాంగోపాల్ వర్మ లాంటి సంచలనమే అన్నాడు.దర్శక దిగ్గజం రాజమౌళి సైతం సందీప్ రెడ్డిని న్యూ ఏజ్ మేకర్ గా అభివర్ణించారు. ఇంతకు మించి సందీప్ గురించి చెప్పాల్సింది ఏముంది. అయితే అతడి కథల పట్ల, మేకింగ్ పట్లా అదే స్థాయిలో విమర్శలు కూడా వ్యక్తమయ్యాయి అన్నది అంతే వాస్తవం. క్రిటిక్స్ సహ మేధావర్గం సందీప్ సినిమాల్ని విమర్శించారు. అలాగని వాటిని సందీప్ లైట్ తీసుకోలేదు. తన వెర్షన్ తాను సూటిగానే విమర్శకులకు చెప్పాడు.అంతిమంగా మహిళల్ని కించపరచడం అన్నదే? సందీప్ కథల్లో హైలైట్ అయింది. అయితే తాజాగా సందీప్ రెడ్డి పూర్తి స్థాయిలో ఓ లేడీ ఓరియేంటెడ్ సినిమా చేస్తానని ప్రకటించడం విశేషం. సినిమా అంతా మహిళా పాత్రలతోనే ఉంటుందన్నాడు. ఎక్కడా ఫీమేల్ పాత్ర కనిపించదని... లేడీ ఆర్టిస్టులకే పెద్ద పీట వేసి చేస్తానంటున్నాడు. కానీ ఈ సినిమా చేయడానికి ఓ నాలుగైదేళ్లు అయినా సమయం పడుతుందంటున్నాడు. ప్రస్తుతం తన వద్ద వేరే కథలు ఉన్నాయని, ముందుగా వాటిని పూర్తి చేసి రిలీజ్ చేయాలన్నాడు.మరి ఇలా మహిళలపై సినిమా చేస్తున్నారంటే గతంలో వచ్చిన విమర్శలకు చెక్ పడుతుందా? అంటే అలాగేమీ ఉండదని...లేడీ ఓరియేంటెడ్ సినిమా తీసినా? ఆ కోణంలో కూడా తనపై విమర్శలు ఎక్కు పెడతారని అభిప్రాయపడ్డాడు. ఫీమేల్ యాంటీ ఓరియేంటెడ్ సినిమాలు చేయడంలో ఉపెంద్ర అప్పట్లో ఓ వెలుగు వెలిగిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆయన ఆ తరహా సినిమాలు చేయడం మానేసాడు. మళ్లీ ఇంత కాలానికి సందీప్ ఉపెంద్రకు భిన్నంగా మేల్ యాంటీ ఓరియేంటెడ్ చిత్రాలకు తెర లేపుతున్నాడు



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM